ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

# SUPHALA AKSHARAM

THURSDAY 19TH MARCH 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 346 COST : 3\- KHAMMAM, TELANGANA

గురువారం 19 మార్చి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 346 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఢిల్లీ అగ్నిప్రమాదంలో 9మంది మృతి

- నాలుగు అంతస్థుల భవనం అగ్నికి ఆహుతి

న్యూఢిల్లీ,మార్చి18 ఢిల్లీలోని పాలెంలో అగ్నిప్రమాదం జరిగిన ఘటనలో 9 మంది మృతిచెందారు. మరో ముగ్గురు గాయపడ్డారు. రామ్ చౌక్ మార్కెట్‌లో ఉన్న 4 అంతస్తుల భవనంలో ఉదయం 7 గంటలకు అగ్నిప్రమాదం చోటుచేసుకున్నది. ఆ సమయంలో చాలా మంది నిద్రలో ఉన్నట్లు తెలుస్తోంది. ఆ భవనం బేస్మెంట్, గ్రౌండ్‌ఎ÷-లోర్‌లో బట్టల దుకాణంతో పాటు కాస్మెటిక్స్ షోరూం కూడా ఉన్నది. అయితే బిల్డింగ్‌లోని టాప్ రెండు ఫ్లోర్లలో

➢ 2వ పేజిలో..

## ఉగాది శుభాకాంక్షలు




పాఠకులకు, ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు పరాభవనామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

ఎడిటర్ / పత్రిక యాజమాన్యం

## జీతాలు తీసుకుంటూ సభకు రాకుంటే ఎలా

- గవర్నర్ ప్రసంగం దార్శనికతకు అద్దం
- తెలంగాణ విజన్‌ను ఆవిష్కరించాం
- చేసిందీ..చేయబోయేది స్పష్టం చేశాం
- సూచనలు ఇచ్చే ప్రయత్నం చేయని విపక్షం
- గవర్నర్‌ను ఆహ్వానించేందుకు కూడా రాని కెసిఆర్
- ఇంకా అహంకార ధోరణి వీడని కొందరు నేతలు
- కెసిఆర్ సభకు వచ్చి సూచనలు సలహాలు ఇవ్వాలి
- గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి సిఎం సమాధానం



హైదరాబాద్,మార్చి18 (అక్షరం న్యూస్) గవర్నర్ ప్రసంగం ద్వారా రాష్ట్ర భవిష్యత్తు ప్రణాళికలు వివరించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఎలా ముందుకు పోవాలో..పోతున్నదో ఇందులో వివరించామని అన్నారు. తెలంగాణ విజన్‌ను ఆవిష్కరించిందన్నారు. గవర్నర్‌తో చర్చించిన తర్వాతే ప్రసంగాన్ని తయారు చేశామన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో సీఎం మాట్లాడారు. 'రాజులు పోయినా.. రాజ్యాలు పోయినా.. రాచరికపు పోకడలు పోలేదు. కొందరు ఇంకా తమను తాము రాజులుగా భావిస్తున్నారు. నియంత పోకడలతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు అదే అహంకార ధోరణి.. లేనప్పుడూ అదే ధోరణి అని ప్రతిపక్షంపై సీఎం మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే నాయకులని పేర్కొన్నారు.కొత్త గవర్నర్‌ను కలిసేందుకు ప్రతిపక్ష నేత వస్తారనుకున్నాం. ప్రధాన ప్రతిపక్షం కూడా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతుందనుకున్నాం. గవర్నర్ ప్రసంగంపై సూచనలు, సలహాలు వస్తాయనుకున్నాం. ప్రధాన ప్రతిపక్షం నుంచి కనీస స్పందన రాలేదు. కేసీఆర్ సభకు రావాలని కోరుకుంటున్నాం. ఆయన సభలో పాల్గొని సూచనలు, సలహాలు ఇవ్వాలని అన్నారు. ఇదే సందర్భంలో బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. రాష్ట్రానికి కొత్త గవర్నర్ వచ్చిన కనీసం శుభాకాంక్షలు తెలిపేందుకైన ప్రధాన ప్రతిపక్ష నేత హోదాలో ఉన్న కేసీఆర్ సభ రాడా.. సభకు రావాల్సిన బాధ్యత లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియంత పోకడలతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని.. బీఆర్‌ఎస్‌ను ఓడించి ప్రజలే తప్పు చేసినట్లుగా కేసీఆర్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అధికారం పోయినా ఇంకా అదే అహంకారంతో ఉన్నారని దుయ్యబట్టారు. కేసీఆర్ ఇప్పటికైనా సభకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. ఆయనకు ఉన్న అనుభవంతో ప్రభుత్వానికి సలహాలు, సూచనలు చేస్తే స్వీకరిస్తామని తెలిపారు. 4 కోట్ల ప్రజలను నిరాశ పర్చేలా ప్రతిపక్షాల తీరు ఉందని తమ ప్రభుత్వం భవిష్యత్ ప్రణాళికలతో ముందుకెళ్తుందని స్పష్టం చేశారు. గవర్నర్ ప్రసంగం చారిత్రాత్మకం. గవర్నర్ ప్రసంగం తెలంగాణ అభివృద్ధికి విశిష్ట ప్రణాళిక. ప్రతి పక్షం కూడా గవర్నర్ ప్రసంగానికి హుందాగా ధన్యవా దాలు తెలుపుతుందని

➢ మిగతా 2వ పేజిలో..

## హార్మూజ్ జలసంధి వద్ద భారీ సైనిక చర్య

- 5 వేల పౌండ్ల డీప్ పెనెట్రేటర్ బాంబుల ప్రయోగం
- అమెరికా తీరుపై మండిపడుతున్న ఇరాన్

వాషఙంగ్టన్,మార్చి18(అక్షరం న్యూస్) హోర్ముజ్ జలసంధిని మళ్లీ ప్రారంభించేందుకు అమెరికా సైన్యం భారీ సైనిక చర్యకు దిగింది. ఇరాన్ తీరప్రాంతంలో ఉన్న కఠిన రక్షణ గల మిస్సైల్ స్థావరాలపై 5 వేల పౌండ్ల డీప్ పెనెట్రే టర్ బాంబులను వరుసగా ప్రయోగించినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. ఈ స్థావరాల్లో ఉన్న యాంటీ షిప్ క్రూజ్ మిస్సైళ్లు హోర్ముజ్ మార్గంలో ప్రయాణించే అంతర్జాతీయ నౌకలకు పెద్ద ముప్పుగా మా రినట్లు తెలిపింది. ఈ దాడులతో ఆ ముప్పును నిర్వీర్యం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించింది. అమెరికా ఇజ్రాయెల్ యుద్ధా నికి

➢ మిగతా 2వ పేజిలో..

## రాష్ట్రం సిగలో మరో మణిహారం

- 22న నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం
- రైతు ఉత్సవాలకు ముస్తాబు అవుతున్న నర్మెట్ట
- నేడుప్రదర్శన శాలలను ప్రారంభించనున్న మంత్రి తుమ్మల
- వ్యవసాయం, పశుసంవర్ధక అనుబంధ రంగాల స్టాల్స్
- 22 వరకు కొనసాగునున్న రైతు ఉత్సవం



హైదరాబాద్,మార్చి18 (అక్షరం న్యూస్) రాష్ట్ర సిగలో మరో మణిహారంగా నిలిచే నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఈ నెల 22న ఘనంగా ప్రారంభంకానుంది. ఇప్పటికే అసెంబ్లీ స్పీకర్, మండలి చైర్మన్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇలా ప్రజా ప్రతినిధులందరికీ ఆహ్వానాలు

➢ మిగతా 2వ పేజిలో..

## మూసీ ప్రక్షాళనపై అసెంబ్లీలో వాదోపవాదాలు

- మూసీని అడ్డుకుంటున్న విపక్ష బిఆర్ఎస్
- రాజకీయాలు చేస్తోందంటూ మండిపడ్డ భట్టి
- డిపిఆర్ సిద్ధం చేశామన్న మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్,మార్చి18 (అక్షరం న్యూస్) తెలంగాణ అసెంబ్లీ వేదికగా మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టుపై అధికార కాంగ్రెస్ మరియు ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం కొనసాగింది. మూసీ ప్రాజెక్టుపై తెలంగాణ శాసనసభలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాదోపవాదాలు జరిగాయి. మూడోరోజు సమావేశాలు ప్రారంభం కాగానే స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్రశ్నోత్తరాలు చేపట్టారు. మూసీ ప్రాజెక్టుపై ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి,

➢ మిగతా 2వ పేజిలో..



## మూసీ ప్రక్షాళన పేరుతో లక్షన్నరకోట్ల దోపిడీ

- డిపిఆర్ లేదు..ప్రణాళిక లేకుండా ఎలా
- మూసీ ప్రక్షాళనపై స్పష్టత లేని ప్రభుత్వం
- పేదల ఇళ్లు కూల్చివేత దారుణం
- బఫర్ జోన్ నిర్ణయంలోనూ అస్పష్టత
- అసెంబ్లీలో మూసీ ప్రక్షాళనపై నిలదీసిన కెటిఆర్
- ప్రభుత్వ తీరుకు నిరసనగా బిఆర్ఎస్ వాకౌట్

హైదరాబాద్,మార్చి18 మూసీ నది ప్రక్షాళనకు తమకు ఎలాంటి వ్యతిరేకత లేదని, అయితే ప్రభుత్వం మూసీ ప్రాజెక్ట్ పేరుతో లక్షన్నర కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడుతున్నందున దాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ అంశంపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా బుధవారం అసెంబ్లీ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ మేరకు అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. అసెంబ్లీలో

➢ మిగతా 2వ పేజిలో..

## ప్రజాసేవలో పదవీ విరమణ లేదు

- రాజ్యసభ ఓపెన్ యూనివర్సిటీ
- సీనియర్ సభ్యుల సేవలు ఇతరులకు ఆదర్శం
- రిటైర్ అవుతున్న రాజ్యసభ సభ్యుల వీడ్కోలులో ప్రధాని మోడీ
- మాతో ప్రేమాయణం..మోడీతో అనుబంధం
- దేవేగౌడపై ఖర్గే ఛతురోక్తులు



న్యూఢిల్లీ,మార్చి18 (అక్షరం న్యూస్) రాజ్య సభలో పదవీ విరమణ చేస్తున్న సభ్యులను ఉద్దేశించి ప్రధాన మంత్రి మోదీ మాట్లాడుతూ, పదవీకాలం ముగిసినంత మాత్రాన ప్రజాసేవ ముగిసినట్టు కాదన్నారు. రాజ్యసభ మేధావుల వేదిక అని, ఇక్కడ లభించే జ్ఞానానికి విలువ కట్టలేమని అన్నారు. హెచ్‌డీ దేవెగౌడ, మల్లికార్జున్ ఖర్గే, శరద్ పవార్ వంటి దిగ్గజ నేతల సహకారాన్ని మరువలేమని, సగానికి పైగా తమ జీవితాన్ని పార్లమెంటుకే అంకితం చేశారని ప్రశంసించారు. కొత్తగా ఎన్నికైన ఎంపీలు వారి నుంచి నేర్చుకోవాల్సినది ఎంతైనా ఉంటుందని సూచించారు.రాజకీయాల్లో ఫుల్‌స్టాప్ ఉండదని ప్రధాని మోదీ అన్నారు.ఆయన రాజ్యసభలో ప్రసంగించారు. 59 మంది సభ్యులు రిటైర్ అవుతున్న నేపథ్యంలో ఆయన మాట్లాడారు. తన సందేశంతో ఆ సభ్యులకు వీడ్కోలు పలికిన ప్రధాని మోదీ మాట్లాడుతూ పార్లమెంట్ ఓ ఓపెన్ యూనివర్సిటీ లాంటిదన్నారు. రిటైర్ అయి వెళ్లిపోతున్న ఎంపీలు.. దేశం కోసం తమ విధులను నిర్వర్తిస్తూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఫేర్‌వెల్ లాంటి సందర్భాల్లో పార్టీల మధ్య ఉన్న విభేధాలు సమసిపోతాయన్నారు. మనలో ఒకేరకమైన భావోద్వేగం వస్తుందని, మనతో ఇన్నాళ్లు పనిచేసిన తోటి సభ్యులు తమ జీవితంలో మరో మార్గాన్ని అన్వేషించబోతున్నారని

➢ మిగతా 2వ పేజిలో..



## ప్రముఖుల ఉగాది శుభాకాంక్షలు

- తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఉగాది శుభాకాంక్షలు

హైదరాబాద్, మార్చి18 (అక్షరం న్యూస్)తెలుగు ప్రజలను ప్రముఖులు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఉభయ రాష్ట్రాల గవర్నర్లు, ముఖ్యమంత్రులు, విపక్ష నేతలు ఉగాది శుభాకాంక్షలు తెలియ చేశారు. కొత్త సంవత్సరంలో అంతా శుభం జరగాలని ఆకాం క్షించారు. గవర్నర్లు అబ్దుల్ నజీర్, శుక్లా, సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి, విపక్ష నేతలు కెసిఆర్, జగన్‌లు శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాని మోడీ కూడా తెలుగు ప్రజలకు ఉగాధి శుభాకాంక్షలు తెలియచేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నేటినుంచిశ్రీ పరాభవ నామ తెలుగు సంవత్సరం

➢ మిగతా 2వ పేజిలో..

# జీతాలు తీసుకుంటూ సభకు రాకుంటే ఎలా

➢ మొదటి పేజి తరువాయి

ఆశించాం. అభివృద్ధిలో కలిసి వస్తారని ఆశించాం.. కానీ అహంకారం ప్రదర్శించారు. 4 కోట్ల మంది ప్రజలను నిరాశ పర్చేలా ప్రతిపక్షాల తీరు ఉందన్నారు. ఆరోపణలు, ప్రత్యారోపణలతో సభను పక్క దారి పట్టించారు. ప్రతిపక్షంలో కూర్చొబెట్టిన వాళ్ల తీరు మారలేదు. సభ సంప్రదాయాలను విపక్ష నేత గౌరవించకపోవడం రాష్ట్రానికి మాయని మచ్చ. ప్రతిపక్ష నాయకుడు ఇప్పటిదాకా కోటీ 6 లక్షలకు పైగా జీతభత్యాలు పొందారు. కేసీఆర్ ఇప్పటికైనా సభకు రావాలని అన్నారు. ప్రపంచ దిగ్గజ ఐటీ కంపెనీలు హైదరాబాద్‌లో ఏర్పాటయ్యేందుకు మాజీ ప్రధాని పీవీ విధానాలే కారణం. పీవీ నరసింహారావు, నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి తొలిసారి హైటెక్ సిటీకి పునాది రాయి వేశారు. అనంతరం చంద్రబాబు, వాజ్‌పేయీ హైటెక్ సిటీని పూర్తి చేశారు. ప్రస్తుతం ఏఐ ద్వారా లక్షలాది ఉద్యోగాలు పోయి నిరుద్యోగ సమస్య తలెత్తే పరిస్థితి. ఈ పరిస్థితుల్లో మనం భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకోవాల్సి ఉంది. సవాళ్లను ఎదుర్కోవడంపై విజన్ డాక్యుమెంట్‌ను సభలో ప్రవేశపెట్టాం' అని సీఎం అన్నారు. గవర్నర్ ప్రసంగం కేవలం ప్రభుత్వ కార్యక్రమాల జాబితా కాకుండా, భవిష్యత్తు తెలంగాణకు ఒక విజన్ డాక్యుమెంట్‌గా నిలిచిందని పేర్కొన్నారు. గవర్నర్ ప్రసంగం తెలంగాణ ప్రజల ఆశయాలను ప్రతిబింబించిందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి పట్ల ప్రభుత్వ సంకల్పాన్ని చూపించిందని చెప్పుకొచ్చారు. భవిష్యత్ ఆర్థిక ప్రణాళికలకు బలమైన పునాది వేసిందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ, రాష్ట్ర అభివృద్ధి పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న సంకల్పాన్ని, గొప్ప విజన్‌ను గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆవిష్కరించారని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ చేసిన ప్రసంగం చరిత్రాత్మకమని ఉద్ఘాటించారు. గవర్నర్ చేసిన ప్రసంగం కేవలం అక్షరాల రూపంలో ఉన్న ఆలోచనలు కాదని.. తెలంగాణ అభివృద్ధికి మార్గదర్శి అని వ్యాఖ్యానించారు. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ రాష్ట్రం ఎదగడానికి అవసరమైన విశిష్ఠ ప్రణాళిక అని తెలిపారు. అలాంటి గొప్ప సంకల్పాన్ని, పవిత్ర శాసన సభ వేదిక నుంచి రాష్ట్ర ప్రజల ముందు ఉంచిన గవర్నర్ శుక్లాకి ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించుకున్న సందర్భంగా ప్రధాన ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ వస్తారని అనుకున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కొత్త గవర్నర్‌కు కేసీఆర్ శుభాకాంక్షలు చెబుతారని భావించామని.. కానీ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు సభకు రాలేదని ప్రశ్నించారు. ప్రజలు బుద్ధిచెప్పి ప్రతిపక్షంలో కూర్చోబెట్టినా ఇప్పుడూ అదే తీరుగా బీఆర్ఎస్ నేతలు ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తారు. డిసెంబర్ 1, 2023 నుంచి ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రూ.1.6కోట్లకు పైగా జీతభత్యాలు పొందారని ప్రస్తావించారు. అసెంబ్లీలో కేసీఆర్ తన విధులకు హాజరు కాకుండా జీతభత్యాలు తీసుకోవడంపై ఒక నిర్ణయం తీసుకోవాలని అన్నారు.ఇప్పటికైనా కేసీఆర్ సభకు రావాలని, వస్తారని ఆశిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. గత చరిత్రను అనుభవాలుగా మార్చుకుంటూ భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకోవాలని గవర్నర్ ప్రసంగంలో వివరించారని అన్నారు. సంక్షోభ సమయంలో దేశ ప్రధానిగా జవహర్ లాల్ నెహ్రూ బాధ్యతలు చేపట్టారని గుర్తుచేశారు. నెహ్రూ తీసుకున్న ప్రణాళికలతోనే ఇవాళ దేశం ఈ పరిస్థితుల్లో ఉందని తెలిపారు. మొదటి తరంలో నెహ్రూ- ఇందిరాగాంధీ గొప్ప విధానాలు తీసుకువచ్చారని ఉద్ఘాటించారు. సరళీకృత విధానాలతో దేశ ఆర్థిక గతిని మార్చిన ఘనత పీవీ నరసింహారావుదని తెలిపారు. 1990 నుంచి 2020 వరకు 30 ఏళ్లు పీవీ నరసింహారావు నుంచి మన్మోహన్ సింగ్ వరకు అనేక సంస్కరణలు తీసుకొచ్చారని ప్రస్తావించారు. భవిష్యత్తులో ఏఐ సునామీ రాబోతుందని చెప్పుకొచ్చారు. దీనిని ఎదుర్కొనేందుకు ఎలాంటి ప్రణాళికలు రూపొందించిన ఒక పాలసీ డాక్యుమెంట్‌ను గవర్నర్ తన ప్రసంగంలో వివరించారని అన్నారు. ప్రతిపక్ష నాయకులు తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్‌ను కనీసం చదివారా..? చూశారా..? అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని మనం భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించకపోతే తర్వాత తరాలు మనల్ని క్షమించవని హితవు పలికారు. ఇది నవశకానికి నాంది పలుకాల్సిన సమయమని నొక్కిచెప్పారు. అధికారం కోల్పోయామనే దు:ఖమే తప్ప ప్రభుత్వానికి సహకరించాలనే ఆలోచన ప్రధాన ప్రతిపక్షానికి లేదుని ఆగ్రహించారు. అందుకే ఎవరు అడ్డుపడ్డా అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నామని స్పష్టం చేశారు. అన్ని రంగాల మేధావులతో సమన్వయం చేసుకుని తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించు కున్నామని వివరించారు. తెలంగాణను క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించుకున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## రాష్ట్రం సిగలో మరో మణిహారం

➢ మొదటి పేజి తరువాయి

అందజేసినట్టు తెలిపారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రభుత్వం నిర్వహించే రైతు ఉత్సవాల కోసం నర్మెట్ట కర్మాగార ప్రాంతం ముస్తాబు అవుతోంది. ఉగాది పర్వదినాన సాయంత్రం 4 గంటలకు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల ప్రదర్శనశాలలను ప్రారంభించి ఉత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు. రాష్ట్ర సచివాలయంలో బుధవారం మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, వివేక్ వెంకటస్వామిలతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఈ రైతు మహోత్సవంలో వ్యవసాయం, పశుసంవర్ధక , అనుబంధ రంగాలకు సంబంధించిన మొత్తం 150 స్టాల్స్ ఏర్పాటు కానున్నాయి. వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్యశాఖల విభాగాలు, విశ్వవిద్యాలయాలు, బ్యాంకులు, ఎఫ్.పి.ఓలు, స్టార్టప్ కంపెనీలు మరియు ప్రైవేట్ సంస్థలు తమ ఆధునిక సాంకేతికతలు, సేవలు, అవకాశాలను రైతులకు పరిచయం చేయనున్నాయి. బ్యాంకులు, ఎఫ్.పి.ఓలు, స్టార్టప్‌లు, ప్రైవేట్ కంపెనీల నిపుణులు, శాస్త్రవేత్తలతో రైతులు నేరుగా ముఖాముఖి చర్చించే ప్రత్యేక వేదికను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది. రైతు ఉత్సవం ఈ నెల 22 వరకు కొనసాగుతుంది. ప్రతి రోజు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్యశాఖ శాస్త్రవేత్తలు, అనుబంధ శాఖల అధికారులు, అవార్డు గ్రహీతలు,అభ్యుదయ రైతులతో ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహించబడతాయి. నెల 22న సాయంత్రం 4 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ప్రారంభించి రైతన్నలకు అంకితం చేయనున్నారు. అదే రోజున ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ దగ్గర 80 కోట్లతో నిర్మించే గ్రి÷నైరీ యూనిట్ కి శంకుస్థాపన కూడా చేయనున్నారు. కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి గారు రైతులతో వ్యవసాయరంగంలోని కీలక అంశాలపై ప్రత్యక్షంగా ముఖాముఖి మాట్లాడనున్నారు. అలాగే ఈ వేదిక నుండే ముఖ్యమంత్రిగారు రైతు భరోసా నిధులు విడుదల చేయనున్నారు. నర్మెట్టలో ప్రారంభమవుతున్న ఈ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ రైతులకు మైలురాయిగా నిలవనుంది.

## మూసీ ప్రక్షాళనపై అసెంబ్లీలో వాదోపవాదాలు

కాలేరు వెంకటేశ్ తదితరులు మాట్లాడారు. మూసీ ప్రక్షాళనను బీఆర్ఎస్ అడ్డుకుంటోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ ప్రాజెక్టుపై బీఆర్ఎస్ తన స్పష్టమైన వైఖరిని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. నదీ పరివాహక ప్రాంతంలోని పేదల జీవితాలను మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంటే, ప్రతిపక్షం మాత్రం రాజకీయ లబ్ది కోసం అడ్డుపడుతోందని ఆయన ఆరోపించారు. మూసీ నిర్వాసితుల పునరావాసంపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బాధితులకు అదే ప్రాంతంలో అత్యాధునిక అపార్ట్‌మెంట్లు నిర్మించి ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. నిరుపేదలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, కానీ నిర్వాసితులు మురికి కూపంలోనే మగ్గిపోవాలని బీఆర్ఎస్ కోరుకుంటోందని ఆయన మండిపడ్డారు. ఈ ప్రాజెక్టు కేవలం నదిని శుభ్రం చేయడం మాత్రమే కాకుండా, హైదరాబాద్ నగర రూపురేఖలను మార్చేలా అభివృద్ధి చేస్తామని డిప్యూటీ సీఎం ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధికి ఆటంకం కలిగిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను మానుకోవాలని ఆయన ప్రతిపక్షానికి సూచించారు. అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ మొదటి దశ డీపీఆర్ తయారైందని చెప్పారు. అంచనా వ్యయం రూ.6,500 కోట్ల నుంచి రూ.7000 కోట్లుగా చెప్పారు. ఈ ప్రాజెక్టుతో 1,435 నిర్మాణాలు ప్రభావితమయ్యే అవకాశముందన్నారు. తుది ఎన్యుమరేషన్ కొనసాగుతోందని చెప్పారు. బఫర్ జోన్‌లో ఉన్నవారికి టీడీఆర్ ఇస్తామని.. 2013 చట్టం ప్రకారం అవసరమైన భూసేకరణ, సహాయ, పునరావాస కార్యక్రమాలు చేపడతామని మంత్రి వివరించారు. అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ మంత్రి శ్రీధర్‌బాబు సమాధానం సంతృప్తిగా లేదన్నారు. 'డీపీఆర్ తయారీకి 18 నెలలు పడుతుందని జనవరిలో చెప్పారు. పాకిస్థాన్‌లో నిషేధించిన కంపెనీకి అవకాశం ఇచ్చారు. డీపీఆర్‌ను సభ ముందు పెట్టాలి. రుణానికి ఏడీబీ సూత్రప్రాయంగా అంగీకరించినట్లు గతంలో సభలో మంత్రి తెలిపారు. కానీ.. డీపీఆర్ ఇవ్వలేదని.. రుణం మంజూరు చేయలేదని ఏడీబీ స్పష్టం చేసింది.

# మూసీ ప్రక్షాళన పేరుతో లక్షన్నరకోట్ల దోపిడీ

➢ మొదటి పేజి తరువాయి

మూసీ ప్రక్షాళనపై బీఆర్ఎస్ సభ్యులు అడిగిన ప్రశ్నకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన దాటవేసే ధోరణిలో సమాధానం ఇవ్వడంపై కేటీఆర్ మండిపడ్డారు. ప్రభుత్వం దగ్గర పైసలు లేవు.. ప్రణాళికలు లేవని విమర్శించారు. మూసీ ప్రక్షాళనకు మేం వ్యతిరేకం కాదు.. లక్షన్నర కోట్ల దోపిడీకి మాత్రమే వ్యతిరేకమని స్పష్టం చేశారు. మూసీ ప్రక్షాళనపై అసెంబ్లీలో బుధవారం జరిగిన చర్చ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కేటీఆర్ పలు ప్రశ్నలు సంధించారు. మూసీ ప్రాజెక్టు కోసం రుణం మంజూరైందని గతంతో మంత్రి చెప్పారని తెలిపారు. డీపీఆర్ కూడా సబ్‌మిట్ చేయలేదని అప్పుడు ఏడీబీ చెప్పిందని పేర్కొన్నారు. రుణం మంజూరు కాలేదని ఈ నెల 11వ తేదీన ఏడీబీ లేఖ ఇచ్చిందన్నారు. డీపీఆర్ తయారీకి 18 నెలలు పడుతుందని గతంతో ప్రభుత్వం చెప్పిందని గుర్తుచేశారు. 18 నెలలు పడుతుందన్న డీపీఆర్ రెండు నెలల్లో ఎలా వచ్చిందని ప్రశ్నించారు.మూసీ ప్రాజెక్టు మొదటి ఫేజ్ తర్వాత ఎన్ని ఫేజులు ఉంటాయని కేటీఆర్ అడిగారు. మూసీ ప్రాజెక్టుకు ఎన్ని ఫేజులు ఉన్నాయని ప్రశ్నించారు. రూ.16వేల కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టు లక్షన్నర కోట్లు ఎందుకు అని నిలదీశారు. మూసీ ప్రాజెక్టులో బఫర్ జోన్ ఎంత అని ప్రశ్నించారు. మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టుతో వేలాది మంది నష్టపోతున్నారని తెలిపారు. మూసీ ప్రాజెక్టుతో రేవంత్ సర్కార్ గృహ మేధ యాగం చేస్తోందని మండిపడ్డారు. బ్లాక్ లిస్ట్ చేసిన కంపెనీలకు కాంట్రాక్టు ఎందుకిస్తున్నారని ప్రశ్నించారు. డీపీఆర్ లేకుండా హడావిడిగా ఇళ్లు ఎందుకు కూలుస్తున్నారని అడిగారు. కేటీఆర్ ప్రశ్నలకు సమాధానం చెప్పలేక నీళ్లు నమిలిన ప్రభుత్వం.. దాటవేసే ధోరణిలో వ్యవహరించింది. దీంతో బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. మూసీపై రేవంత్ సర్కార్ తీరుకు నిరసన తెలిపారు. ముఖ్యంగా డీపీఆర్ తయారీ, ఇళ్ల కూల్చివేతలు, భూసేకరణ, ప్రాజెక్ట్ వ్యయం పెంపు, అలాగే ప్రభుత్వం చేస్తున్న విభిన్న ప్రకటనలలో ఉన్న విరుద్ధతలను ఎత్తిచూపుతూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, సుధీర్ రెడ్డి, కాలేరు వెంకటేష్, బండారు లక్ష్మారెడ్డి కలిసి మూసీ ప్రాజెక్టుపై అనేక సందేహాలను వ్యక్తం చేశారు. మొత్తం 16 వేల కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టును లక్షన్నర కోట్లకు పెంచడం వెనుక ఉద్దేశ్యం ఏమిటో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఒకవైపు లక్షన్నర కోట్లు అంటుండగా, సభలో మాత్రం నాలుగు, ఐదు వేల కోట్లు అని చెప్పడం ఎలా సాధ్యమైందని ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టును ఎన్ని దశల్లో అమలు చేస్తారు, ఎంత భూసేకరణ జరుగుతుంది, ఎన్ని ఇళ్లు కూల్చివేస్తారు అనే విషయాలను ప్రభుత్వం స్పష్టంగా వెల్లడించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. గెజిట్ ప్రకారం 10,000 పైగా ఇళ్లు కూల్చివేతకు గురవుతాయని, 3,260 ఎకరాల భూమి సేకరణ జరుగుతుందని పేర్కొన్నారు.

బఫర్ జోన్‌ను విస్తరించామని స్థానిక ఆర్డీవో చెబుతున్నారని, అసలు బఫర్ జోన్ ఎంత వరకు పెంచారో, దానికి ప్రమాణాలు ఏమిటో ప్రభుత్వం వివరించాలని డిమాండ్ చేశారు. మూసీ ప్రాజెక్ట్ పేరిట ప్రజల ఆస్తులు, ఇళ్లు, జీవనోపాధిపై దెబ్బతీసే చర్యలను బీఆర్ఎస్ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోదని, పారదర్శకత లేకుండా తీసుకునే ప్రతి నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం వద్ద డీపీఆర్ ఉందా లేదా అన్న విషయానికే స్పష్టమైన సమాధానం లేదని విమర్శించారు. మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ సైతం డీపీఆర్ లేదని చెబుతున్నారని తెలిపారు. ఎన్ని ఇళ్లు కూల్చివేస్తున్నారు అనే విషయానికీ ప్రభుత్వం సరైన వివరాలు ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వం÷వ్ స్టార్ హోటళ్లలో ప్రజెంటేషన్లు చేయకుండా, బాధితులతో ప్రజల మధ్యే ప్రజెంటేషన్ ఇవ్వాలని తాము డిమాండ్ చేసినట్లు తెలిపారు. ఈ కారణంగానే ప్రభుత్వం ఏర్పాటు చేసిన పవర్

పాయింట్ ప్రజెంటేషన్‌కు బీఆర్ఎస్ హాజరుకాలేదని స్పష్టం చేశారు. మూసీ నదిని మురికి కూపంగా మార్చింది కాంగ్రెస్ పార్టీయేనని కేటీఆర్ ఆరోపించారు. ఇప్పుడు అదే పార్టీ ప్రజల పేరుతో భారీ ప్రాజెక్ట్ పేరుతో అవినీతి చేయాలని చూస్తోందని అన్నారు. ప్రభుత్వం వద్ద డీపీఆర్ ఉంటే వెంటనే సభలో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. 50 మీటర్ల బఫర్ జోన్ అని చెప్పి, ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న హనుమాన్ నగర్‌కు నోటీసులు ఇవ్వడం ప్రభుత్వ అస్పష్టతకు నిదర్శనమని విమర్శించారు. మొదట 1,400 ఇళ్లు కూల్చివేస్తామని చెప్పి, ప్రస్తుతం 10,000 ఇళ్లకు పైగా నోటీసులు ఇవ్వడం ఎలా జరిగిందో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో సొంత జిల్లాలోనే ఇళ్లు కూల్చివేస్తున్నా ఉప ముఖ్యమంత్రికి కనీస సమాచారం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం వద్ద నిధులు లేవని, సరైన ప్రణాళిక లేదని, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ లోన్ కూడా లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. మూసీ ప్రాజెక్ట్ డీపీఆర్ తయారీని 'మెయిన్ హార్ట్' అనే కంపెనీకి అప్పగించారని, ఈ కంపెనీని సింగపూర్, పాకిస్తాన్, భారతదేశంలోని అనేక సంస్థలు బ్యాన్ చేశాయని తెలిపారు. గతంలో ఇదే అసెంబ్లీలో డీపీఆర్ తయారీకి కనీసం 18 నెలలు పడుతుందని చెప్పి, ఇప్పుడు కేవలం రెండు నెలల్లో డీపీఆర్ సిద్ధమైందని చెబుతుండటం అనుమానాస్పదమని అన్నారు. రెండు నెలల్లో అద్భుతంగా డీపీఆర్ తయారు చేసి ఉంటే, దాన్ని ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. మూసీ ప్రాజెక్టుకు ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ రుణం ఇవ్వడానికి అంగీకరించిందని మంత్రి శ్రీధర్ బాబు సభలో చెప్పారని, కానీ బ్యాంక్ అధికారులను సంప్రదించగా జనవరి 23 నాటికి ఎలాంటి డీపీఆర్ తమకు అందలేదని, కాబట్టి రుణంపై ఎలాంటి అంగీకారం లేదని స్పష్టం చేశారని తెలిపారు. మార్చి 11న కూడా అదే విషయాన్ని ఏడీబీ మరోసారి స్పష్టం చేసిందని అన్నారు. ప్రభుత్వం తన సమాచారాన్ని సరిదిద్దుకోవాలి లేదా కావాలనే ప్రజలను, సభను తప్పుదోవ పట్టిస్తున్నదా అనే అనుమానం కలుగుతోందని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## ప్రముఖుల ఉగాది శుభాకాంక్షలు

➢ మొదటి పేజి తరువాయి

ప్రారంభం కానుంది. కొత్త సంవత్సరంలో రాష్ట్ర ప్రజలకు శుభం కలగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. కొత్త ఏడాదిలో కాలం కలిసి రావాలని, సమృద్ధిగా వానలు కురిసి, పాడి పంటలతో రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని ముఖ్యమంత్రి అభిలషించారు. గత సంవత్సరం ఉగాది పండుగ రోజున రాష్ట్రంలో రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించామని సీఎం గుర్తు చేశారు. ఈ ఏడాదిలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మెరుగైన అభివృద్ధి సాధించి దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలు చాటిచెప్పేలా అందరూ ఉగాది పండుగను సంతోషంగా జరుపుకోవాలని సీఎం అన్నారు.

## హార్మూజ్ జలసంధి వద్ద భారీ సైనిక చర్య

➢ మొదటి పేజి తరువాయి

ప్రతిగా ఇరాన్ హార్మూజ్ జలసంధిని మూ సివేయడంతో ప్రపంచ చమురు సరఫరాలో సుమారు ఐదో వంతు ప్రభావితమైంది. అనేక దేశాలకు చెందిన చమురు నౌకలు అక్కడే నిలి చిపోవడంతో సముద్ర రవాణా వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింది. దీనివల్ల అంతర్జాతీయ మార్కెట్లలో ఇంధన ధరలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. ఈ పరిణామాల మధ్య హార్మూజ్ భద్రత కోసం సహకరించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మిత్ర దేశాలను కోరినా పెద్దగా స్పందన రాలేదు. నాటో దేశాలు కూడా సైనిక సహాయం విషయంలో వెనుకంజ వేశాయి. 'మేము ఎంతోసహాయం చేసినప్పటికీ మాకు మద్దతు రావడం లేదు' అంటూ ట్రంప్ అసహనం వ్యక్తం చేశారు. దీంతో ఈ దాడికి దిగినట్టు తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. అణు ఆయుధాల అభివృద్ధి దిశగా తాము సాగుతున్నామన్న అమెరికా ఆరోపణల ను ఇరాన్ ఖండించింది. తమ అణు కార్యక్రమం పూర్తిగా శాంతియుత అవసరాలకే పరిమితమ ని స్పష్టం చేసింది. ఇదే సమయంలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ నెలలుగా ఒత్తిడి తీసుకువస్తున్న నేపథ్యంలో ట్రంప్ ఈ యుద్ధని ర్ణయాన్ని ముందుకు నెట్టినట్లు అంతర్జాతీయ వర్గాలు భావిస్తున్నాయి. బంకర్ బస్టర్ గా పిలిచే ఈ డీప్ పెనెట్రేటర్ బాంబులు భూమిలో లోతుగా దాగి ఉన్న లేదా బలమైన కాంక్రీట్ నిర్మాణాల్లో ఉన్న లక్ష్యాలను ఛేదించి పేలేలా రూపొందించారు. ఒక్కో బాంబు ధర లక్షల డాలర్ల వరకు ఉంటుందని అంచనా. గతంలో అమెరికా మరింత భారీ 30 వేల పౌండ్ల బాంబులను కూడా వినియోగించినప్పటికీ, ప్రస్తుత దాడిలో ఉపయోగించినవి. కీలక లక్ష్యాలను కచ్చితంగా ధ్వంసం చేసే విధంగా ప్రయోగించినట్లు సమాచారం.

## ఢిల్లీ అగ్నిప్రమాదంలో 9మంది మృతి

➢ మొదటి పేజి తరువాయి

ఆ ఇంటి యజమానులు ఉంటున్నారు. అగ్నిప్రమాదంలో మృతిచెందిన వారిని ప్రవేశ్, కమాల్, ఆశు, లాడో, హిమాన్షి, దీపికతో పాటు ముగ్గురు మైనర్ బాలికలు ఉన్నారు. అనిల్, సచిన్‌తో పాటు మరో రెండు ఏళ్ల అమ్మాయి గాయపడ్డారు. ప్రస్తుతం వారికి చికిత్స కొనసాగుతోంది. పాలంకు చెందిన పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు. ఢిల్లీ అగ్నిమాపక సిబ్బందితో పాటు పోలీసులు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. బిల్డింగ్ ఓనర్‌ను రాజేంద్ర కశ్యప్‌గా గుర్తించారు. కుటుంబసభ్యులు బిల్డింగ్‌లోని రెండో, మూడో ఫ్లోర్లలో నివసిస్తున్నారు. 20 ÷ర్ టెండర్లు, 11 సీఏటీఎస్ అంబులెన్సులు, బీఎస్ఈఎస్ , ఎయిర్ ఫోర్స్ పోలీసు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. ప్రమాదం జరిగిన ప్రాంతానికి ఫోరెన్సిక్ బృందం చేరుకున్నది. స్థానిక పోలీసులు ఘటనపై విచారణ చేస్తున్నారు.

## ప్రజాసేవలో పదవీ విరమణ లేదు

గ్రహిస్తామని ప్రధాని పేర్కొన్నారు. అయితే మళ్లీ రాజ్యసభకు రాలేని వారిని ఉద్దేశిస్తూ.. రాజకీయాల్లో ఫుల్ స్టాప్ అంటూ ఉండదని, మీ కోసం భవిష్యత్తు ఎదురుచూస్తోందని, ఈ దేశ నిర్మాణం కోసం మీ అనుభవాలు చాలా అవసరం ఉంటుందని ప్రధాని తెలిపారు. డిప్యూటీ చైర్మన్ హరివంశ్ గురించి కూడా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆయన చాలా మృదుస్వభావి అని అన్నారు. కానీ నిత్యం కార్యాచరణలో నిమగ్నమై ఉంటాడన్నారు. కేంద్ర మంత్రి రాందాస్ అత్వాలే గురించి మాట్లాడుతూ ఆయన నిజంగా ఎవర్‌గ్రీన్ అన్నారు. సభ బయట కూడా ఆయన వ్యంగాన్ని , హాస్యాన్ని ప్రదర్శించాలని ఆశించారు. పార్లమెంట్ ప్రక్రియలో ఉన్న ఉభయసభల విధానం గురించి ప్రధాని మోదీ ప్రస్తావిస్తూ.. ఓ చట్టానికి ఆమోదం దక్కాలంటే రెండో అభిప్రాయం అవసరమని, అలాంటి విధానం వల్ల ప్రజాస్వామ్యం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ఒక సభలో తీసుకున్న నిర్ణయం.. రెండో ఓపీనియన్ కోసం మరో సభకు వెళ్తుందని, అక్కడ జరిగిన చర్చతో నిర్ణయాత్మక విధానం కొత్త రూపు సంతరించుకుంటుదని ప్రధాని అన్నారు. రాజ్యసభలో పదవీకాలం ముగిసిన సభ్యుల వీడ్కోలు సభలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే బుధవారం నాడు కాసేపు నవ్వులు పూయించారు. మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడను ఉద్దేశించి మాట్లాడుతూ, గత 54 ఏళ్లుగా ఆయన తనకు తెలుసని, ఆయనతో కలిసి పనిచేశానని చెప్పారు. 'అయితే ఏమి జరిగిందో తెలియదు కానీ, ఆయన మాతో ప్రేమ సాగించి మోదీని పెళ్లి చేసుకున్నారు' అంటూ చమత్కరించారు. దీంతో సభలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సహా సభ్యులంతా నవ్వులు చిందించారు. దేశానికి సేవ చేయాలనే తపన కలిగిన వారు రాజకీయాల్లో, ప్రజా జీవితంలో ఎన్నడూ అలసిపోరని ఖర్గే అన్నారు. దేవెగౌడ 1996 లోక్‌సభ ఎన్నికల తర్వాత సుమారు ఒక ఏడాది పాటు ప్రధానమంత్రిగా ఉన్నారు. దేవెగౌడ సారథ్యంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వానికి కాంగ్రెస్ మద్దతిచ్చింది. 2018 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో హెచ్‌డీ దేవెగౌడ 'జేడీఎస్'తో కాంగ్రెస్ పొత్తు సాగించింది. ఆ కూటమి విజయం సాధించింది. దేవెగౌడ కుమారుడు హెచ్‌డీ కుమారస్వామి ముఖ్యమంత్రి అయ్యారు. అయితే 2019లో పలువురు కాంగ్రెస్, జేడీఎస్ ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేయడంతో కుమారస్వామి ప్రభుత్వం కూలిపోయింది. ఆ తర్వాత బీజేపీతో జేడీఎస్ పొత్తు పెట్టుకుంది. కాగా, రాజ్యసభ సభ్యుల వీడ్కోలు సెషన్‌లో శరద్ పవార్, డీఎంకే నేత తిరుచ్చి శివతో తన అనుబంధాన్ని కూడా ఖర్గే గుర్తుచేసు కున్నారు. అయితే పవార్, తిరుచ్చి శివ తిరిగి రాజ్యసభకు రాబోతున్నారు. ఖర్గే తన ప్రసంగంలో కేంద్ర మంత్రి, ఆర్‌పీఐ(ఏ) చీఫ్ రామ్‌దాస్ అథవాలేపై కూడా ఛలోక్తులు విసిరారు. 'ఆయన ఎప్పుడూ తన కవితల్లో మోదీని పొగుడుతుంటారు. ఆయనకు మరే ఇతర కవితలు తెలియవేమో' అంటూ చమత్కరించారు.

## మొయినాబాద్ కేసులో కొత్తకోణం

**• మూడు రకాల డ్రగ్స్ వాడినట్లు సిట్ గుర్తింపు**

హైదరాబాద్,మార్చి18 మొయినాబాద్ ఫార్మ్ హౌస్ డ్రగ్స్ కేస్ లో కొత్త కోణం వెలుగు చూసింది. ఫార్మ్ హౌస్ పార్టీలో నిందితులు మూడు రకాల డ్రగ్స్ వాడినట్లు సిట్ బృందం గుర్తించింది. కోకేన్, ఎండిఎంఏ డ్రగ్స్ వాడినట్లు గుర్తించింది. ముఖ్యంగా నమిత్ శర్మ మూడు రకాలు వాడినట్లు నిర్ధారించారు. పైలట్ రోహిత్ రెడ్డి రెండు రకాల డ్రగ్స్ వాడినట్లు అధికారులు తేల్చారు. ఇక అర్జున్ రెడ్డితో పాటు మిగిలిన నిందితులు ఎండిఎంఏతో పాటు మేతోతిపెన్ వాడినట్లు తెలిపారు. పోలీసులు అధిక కిక్ కోసం రోహిత్ నమిత్ శర్మ కాస్ట్లీ మద్యంతో పాటు డ్రగ్స్ కలిపి తీసుకున్నట్లు గుర్తించారు పోలీసులు. పార్టీకి సిమ్లా నుంచి కౌశిక్ డ్రగ్స్ తీసుకొచ్చినట్లు నిర్ధారించారు అధికారులు. అభిషేక్ నుంచి రెండు రకాల డ్రగ్స్ కొనుగోలు చేశాడు. పైలట్ డ్రైవర్ రోహిత్ ఓఆర్ఆర్ దగ్గర కొనుగోలు చేసినట్లు తేల్చారు.అడ్వకేట్ కౌశిక రవి తాను బిజినెస్ ట్రిప్ కోసం సిమ్లాకి వెళ్ళినప్పుడు అక్కడికి గుర్తు తెలిన వ్యక్తుల దగ్గర నుంచి దాదాపు 15,000 రూపాయలు చెల్లించి తీసుకొని వచ్చినట్లుగా పేర్కొన్నారు. అయితే మిగతా డ్రగ్స్ మిగతా రెండు రకాల డ్రగ్స్ ఎక్కడి నుంచి వచ్చాయి అనే విషయం తెలుసుకున్నప్పుడు పైలట్ రోహిత్ డ్రైవర్ అయిన శరత్ ఈ రెండు రకాల డ్రగ్స్ తెచ్చినట్లుగా అధికారులు గుర్తించారు.

## రాజాసింగ్‌కు మరోమారు బెదరింపు లేఖ

**• చంపేస్తామని బెదరింపులు**



హైదరాబాద్,మార్చి18 గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌కు ప్రాణహాని తలపెట్టేలా బెదిరింపు లేఖ రావడం భాగ్యనగరంలో తీవ్ర కలకలం రేపుతోంది. గతంలో కూడా ఆయనకు పలుమార్లు అంతర్జాతీయ నంబర్ల నుంచి, సోషల్ మీడియా ద్వారా బెదిరింపులు వచ్చినప్పటికీ, ఈసారి ఈనెల 27 స్పష్టంగా పేర్కొంటూ లేఖ రావడం చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈనెల 27వ తేదీలోగా రాజాసింగ్‌ను చంపేస్తామంటూ ఆగంతకులు ఆ లేఖలో హెచ్చరించినట్లు సమాచారం. ఇటీవల ఆయన చేసిన ప్రసంగాలతోనే ఈ బెదిరింపులకు దిగినట్లు తెలుస్తోంది. ఇప్పటికే రాజాసింగ్ చుట్టూ భారీ భద్రత ఉన్నప్పటికీ, ఇలాంటి లేఖలు రావడం ఆయన అనుచరుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ లేఖ అందిన వెంటనే రాజాసింగ్ కార్యాలయ ప్రతినిధులు పోలీసులకు సమాచారం అందించారు. ఈ లేఖ ఎక్కడి నుంచి వచ్చింది? ఎవరు పంపారు? అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. ఈ నేపథ్యంలో రాజాసింగ్ నివాసం, ఆయన వెళ్లే ప్రాంతాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేసే అవకాశం ఉంది.

## అప్పులబాధతో కొడుకు..గుండెపోటుతో తల్లి మృతి

**• జగిత్యాల జిల్లాలో విషాద ఘటన**

జగిత్యాల,మార్చి18 జగిత్యాల అర్బన్ మండలం మోతెలో విషాదం నెలకొంది. తల్లి, కొడుకు ఒకే రోజు మృతి చెందారు. గ్రామానికి చెందిన దొడ్ల సంపత్ (25) అనే యువకుడు అప్పుల బాధతో మంగళవారం సాయంత్రం ఆత్మహత్యకు యత్నించాడు. కరీంనగర్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా.. బుధవారం మృతి చెందాడు. పోస్టుమార్టమ్ నిమిత్తం మృతదేహాన్ని జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కొడుకు మృతితో ఏడుస్తూ అతడి తల్లి మల్లవ్వ (60) గుండెపోటు వచ్చి కుప్పకూలింది. అదే ఆస్పత్రిలో చికిత్స అందించినప్పటికీ ఆమె మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు.

## ఉగాది పచ్చడి వైశిష్ట్యం

**కాలంలో మార్పులను తట్టుకునే ఔషధం**

శ్రీశైలం,మార్చి18 అక్షరం న్యూస్ - :తెలుగువారి కొత్త సంవత్సరం ప్రారంభం కానుంది. తెలుగు పంచాంగం ప్రకారం చైత్రమాసం శుద్ధ పాడ్యమి రోజున ఉగాది పండుగతో కొత్త సంవత్సరం ఆరంభం కానుంది. ఈ ఏడాది ఉగాది పండుగ మార్చి 19న వచ్చింది. ఉగాది పండుగ రోజు అందరూ కచ్చితంగా ఉగాది పచ్చడి తినాలని పండితులు చెబుతుంటారు. అసలు ఆ రోజు ఉగాది పచ్చడి ఎందుకు తినాలి. ఎన్ని రోజులు వసంత గమన శుభవేళ.. పచ్చగా కళకళలాడే ప్రకృతి పరంగా.. రేవతి నక్షత్ర ప్రవేశంతో.. చైత్ర శుద్ధ పాడ్యమి గురువారం రోజున ఉగాది పండుగ .. శ్రీ పరాభవ నామ సంవత్సర కాలగమనం ఆరంభమవుతుంది. ఉగాది పచ్చడిని ఒక్కో చోట ఒక్కో విధంగా తయారు చేస్తుంటారు. అందులో తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు, వగరు అనే ఆరు రుచులను తప్పకుండా ఉండేలా చూస్తారు. ఈ పచ్చడి కోసం చెరకు, అరటి పళ్ళు, మామిడి కాయలు, వేప పువ్వు చింతపండు, జామకాయలు, బెల్లం, జీలకర్ర, మిరపకాయ వంటివి వాడుతుంటారు. ఇన్ని కలిపి చేసిన ఉగాది పచ్చడిని ఒక మహాఔషధమని అంటారు పెద్దలు. ఈ ఉగాది పచ్చడిని ఈ పండుగ నుంచి శ్రీరామనవమి వరకూ లేదాచైత్ర పౌర్ణమి వరకు ప్రతిరోజూ ఉంటే శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని. ఆ సంవత్సరమంతా రోగాలేవీ దరిచేరవనే నమ్మకం కూడా ఉంది. ఆయుర్వేద శాస్త్రం ప్రకారం ఉగాది పచ్చడిని నింబకుసుమ భక్షణం...అశోకకళికా ప్రాశనం అంటారు. రుతువులలో వచ్చే మార్పుల వల్ల వచ్చే రోగాల నుంచి రక్షణగా, ఈ పచ్చడిని ఔషధంగా తీసుకోవడం పూర్వం నుంచే అనవాయితీగా వస్తోంది. పచ్చడిలో ఉండే వేప పువ్వు కడుపులో ఉన్న నులిపురుగులను చంపేస్తుంది. వేపగాలి ఆటలమ్మ అమ్మోరు వంటి అంటురోగాలను దగ్గరకి రానివ్వకుండా కాపాడుతుంది మామిడి యాంటీ వైరల్ లక్షణాలు కలిగి ఉంది. మిరియాలు దగ్గు జలుబు, పైత్యాలను అదుపులో ఉంచుతాయి. బెల్లం రక్తాన్ని శుద్ధి చేస్తుంది. చింతపండు మలబద్దకాన్ని, నీరసాన్ని తగ్గిస్తుంది. ఉప్పు ఎండాకాలంలో వచ్చే హైడ్రేషన్ని తగ్గిస్తుంది. సంవత్సరం అంతా ఎదురయ్యే మంచి చెడులను, కష్ట సుఖాలను సమానంగా తీసుకోవాలనే సందేశాన్ని కూడా ఉగాది పచ్చడి ఇస్తుంది. బెల్లం- తీపి అనేది సంతోషానికి, ఉప్పు- జీవితంలో ఉత్సాహానికి... వేప పువ్వు- చేదు బాధ తాలూకు అనుభవాలకు, చింతపండు- పులుపు నేర్పుగా వ్యవహరించాల్సిన పరిస్థితులకు, పచ్చి మామిడి ముక్కల పులుపు- కొత్త సవాళ్లకు.. కారం సహనం కోల్పోయేట్టు చేసే పరిస్థితులకు సంకేతం అని చెప్తారు.ఉగాది పచ్చడి ఒక మహాఔషధమని పెద్దలు చెబుతుంటారు. ఈ ఉగాది పచ్చడిని శ్రీరామ నవమి వరకూ లేదా చైత్ర పౌర్ణమి వరకు ప్రతిరోజూ తీసుకోవాలి. అలా 9 లేదా15 రోజుల పాటు ఈ ఉగాది పచ్చడి తినడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందంటారు. ఉగాది పచ్చడిలో ఉండే వేప పువ్వు కడుపులో ఉన్న నులిపురుగులను చంపేస్తుంది. వేపగాలి ఆటలమ్మ, అమ్మోరు మొదలైన వ్యాధులను దగ్గరకు రానీయదు. మామిడి యాంటీ వైరల్ లక్షణాలు కలిగి ఉన్నది. ఇది కఫము, వాతము, పైత్యాలనే మూడు దోషాలను అదుపులో ఉంచుతుంది. మనకు వచ్చే జబ్బుల్లో చాలా వరకూ వీటివల్లే వస్తాయి.. 'శతాయుర్వజ్ర దేవయ సర్వ సంపత్రాయచ.. సర్వతిష్ట వినాశయ నిబంకదళ బక్షణమ్' అనే శ్లోకం పఠించి ఉగాది ప్రసాదాన్ని స్వీకరించాలి. పంచాంగ శ్రవణం వినాలి. మంచి ఆశయాలతో ముందడుగు వేయాలి. ఆ రోజున (మార్చి 19) పంచాంగాన్ని విన్న పక్షంలో ఏ గ్రహం మనకి అనుకూలంగా లేదో, ఎవరు మనకి సహాయకులో తెలిసి, ఏయే కష్ట నష్టాలో తెలుసుకొని వాటికి సంబంధించిన ప్రత్యామ్నాయ మార్గాలను ఎన్నుకోగలుగుతామని పండితులు చెబుతున్నారు.

# పరాభవనామ ఉగాది !




హైదరాబాద్,మార్చి18అక్షరం న్యూస్ - : కాలం ఒక ప్రవాహం! కాలం దైవ స్వరూపం. నిరంతరంగా సాగుతూనే ఉంది. ఈ ప్రకృతి ఎప్పుడు మొదలయ్యిందో తెలియదు కానీ..మానవుడు తనకు ఊహ తెలిసి, జ్ఞానం సముపార్జించాక సూర్యచంద్రుల గతులను బట్టి..కాల నిర్ణయం చేశాడిన చెబుతారు. పురాణాల ప్రకారం కాలం అనంతం. కాలానికి తగ్గట్టుగా కర్మలు నెరవేర్చడంతోనే మనిషి 'జ్ఞాన ప్రయాణం' మొదలైంది. అదే ఈ యుగానికి.. 'ఆది' అయింది. కాల మహిమను గుర్తు చేసుకుంటూ తెలుగు వారు చేసుకునే మొదటి పండుగే ఉగాది! చైత్రమాసం...వసంత రుతువు కూడా కాలానికి మార్పుగా గుర్తించాలి. ఉగాది నుంచే బ్రహ్మదేవుడు సృష్టి ఆరంభించాడని, యుగాది కాస్తా ఉగాది అయ్యిందన్న ప్రచారం కూడా ఉంది. కాలాన్ని ఆపడం, దానికి ఎదురెళ్లడం ఎవరి తరమూ కాదు. అయితే, మనిషి తన అవసరాలకు అనుకూలంగా కాలాన్ని విభజించుకున్నాడు. అలా కాలాన్ని పరిశీలించుకుంటూ దానికి తగ్గట్లు నడుచుకుంటూ తన బుద్ధికి పదును పెట్టుకున్నాడు. అలా ఉగాది పండుగను తొలి అడుగుగా గుర్తించాడు. చైత్రశుద్ధ పాడ్యమి సూర్యోదయ సమయంలో బ్రహ్మ ఈ జగత్తును సంపూర్ణంగా సృష్టించాడు. అని సమాధానం చెప్పాడు. ఇది ఇలా ఉంచితే మన దేశంలో పుష్య-మాఘ మాసాలు పంటలు పండి ప్రకృతి రసభరితంగా ఉండేకాలం. ప్రజలు తమ శ్రమ ఫలితాన్ని కట్టెదుట చూస్తూ పొంగి పోతారు.ఇదే మొదట్లో మన సంవత్సరాది. దీనిని సూచించే దినం మకర సంక్రమణం.ఇది మార్గశిర- పుష్య-మాఘమాసాల మధ్యన వచ్చేది విషువత్కాలం. విషువత్కాలమంటే పగలూ రాత్రీ సరిసమానంగా ఉండే కాలం. సమరాంత్రిందివే కాలే విషువత్ అన్నాడు అమరసింహుడు. ఈ విషువత్తులు రెండు.మకర సంక్రాంత్రి అలాంటి విషువత్తు లలో ఒకటి. ఈనాటి నుంచి ప్రకృతిలో క్రొత్త క్రొత్త మార్పులు కలగడం ఆరంభం అవుతుంది.మనకొక సంవత్సరమైతే దేవతలకొక దినం. వారి దినం మేషంతో ప్రారంభమౌతోంది; మానవుడు ఋతువులు తన లెక్కలకు ముందు వెనుకలుగా రావడం చూచి, సూర్యచారాన్ని తక్కిన గ్రహాల చారాన్ని లెక్కలు కట్టసాగాడు.సూర్యుడు విషువత్తులో ప్రవేశించిన నాటినుంచి లెక్కకట్టి రాసులు విభజించాడు. ఈవిధంగా నభో మండలం- 12 భాగాలు



అయినది. ఆరాసులతోనే మాస సంకేతం చేసుకున్నాడు. సూర్యుడు ఒక రాశినుంచి మరొకరాశికి ప్రవేశించడానికి దాదాపు 30, 31 దినాలవుతుంది. కాని చంద్రుని వృద్ధిక్షయాలతో ఏర్పడిన నెలకు, తర్వాత సూర్యమానపు నెలకూ క్రమంగా నెలవారా రావడం మొదలైంది. చంద్రమానానికి 19 సం.లకు ఏడు అదనపు నెలలు చేర్చి రెండు మానాలను సర్దుకోవలసి వచ్చించి.కనుకనే ప్రతి మూడోఏటా చంద్రమాన సం.లో ఒక అధిక మాసం వస్తూవుంటుంది. నిజానికి చంద్రమానమే వేదకాలం నుంచి ఆచరణలో ఉన్నదేమో!! సౌరమానం వ్యవహారంలో ఉన్న ప్రాంతాలలోనూ వైదిక కర్మలకు చంద్రమానాన్ని అనుసరించడమే దీని ప్రాచీనతకు ప్రమాణం. ఉత్తరాయణం వసంత రుతువు శుక్ల పక్షం ప్యాడ్యమి తిథి.. ఉగాది పండుగ ఈ ఏడాది మార్చి 19న వచ్చింది. అనాదిగా వస్తున్న ఈ ఉగాది.. 'యుగాది'. అన్న సంస్కృత పదం నుంచి పుట్టింది. మన వేదాలకు మంత్ర సృష్టి జరిగిన రోజు. సూర్యుడు మేషరాశిలో ప్రవేశించే రోజు. కాలం వసంతంలోకి అడుగు పెట్టిన రోజునే ఉగాది. పండుగగా, కొత్తసంవత్సరాదిగా తెలుగువాళ్లు జరుపుకుంటున్నారు. వివిధ రాష్ట్రాల్లో వివిధ పేర్లతో ఈ ఉగాది జరుపుకోవడం ఆచారంగా వస్తోంది. మన సంప్రదాయంలో ఏ పండుగను చూసినా అది ప్రకృతితో ముడిపడి ఉంటుంది. అందులోనూ ఉగాది అయితే దాన్ని ఏకోణంలో చూసినా ప్రకృతి ఆధారంగానే కనిపిస్తుంది. వసంత రుతువు వచ్చిందని తెలియజేసే పండుగ ఉగాది. ఉగాది నాటికి చుట్టు పక్కన ఏ చెట్టును చూసినా లేత ఆకులతో పచ్చగా కనువిందు చేస్తుంటుంది. ఆ సంతోషం కోయిల పాటల్లో, నెమలి నాట్యాల్లో కనిపిస్తుంది. ఉగాది పండుగ వెనక ఉన్న కథనాన్ని ఒక్కొక్కరూ ఒక్కో విధంగా చెప్తారు. ఉగాది.. 'ఉగ' అంటే నక్షత్ర గమనం. జన్మ ఆయుష్మ అని అర్థాలు ఉన్నాయి. వీటికి అది ఉగాది అంటే ఈ ప్రపంచంలో పుట్టిన ప్రతి జీవి ఆయుష్షుడు మొదటిరోజునే ఉగాదిగా మారిందంటారు. చైత్ర శుద్ధ పాడ్యమి నాడే కలియుగం మొదలైందని.. త్రేతాయుగంలో ఉగాది రోజే శ్రీరాముడికి పట్టాభిషేకం జరిగిందని మరో కథనం.. ఈ రోజే శ్రీమహావిష్ణువు మత్స్యావతారంలో సోమకాసురుని సంహరించి వేదాలను బ్రహ్మకు అప్పగించాడని, బ్రహ్మదేవుడు సృష్టిని మొదలు పెట్టిన రోజే ఉగాదని అంటారు. మొదటి తెలుగు చక్రవర్తి శాలివాహనుడు. ఉగాది రోజునే సింహాసనాన్ని అధిష్టించాడనేది కూడా ప్రచారంలో ఉంది. ఉగాది రోజు నుంచే తెలుగు సంవత్సరం మొదలవుతుంది. కాబట్టి ఇది తెలుగువారి మొదటి పండుగగా పేరుగాంచింది. అయితే, తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల్లో కూడా ఉగాదిని గొప్పగా జరుపు కుంటారు.. కర్నాటకలో ఉగాదిమహారాష్ట్రలో గుడిపాడ్వా, తమిళనాడులో 'పుత్తాండు అనే పేరుతో, కేరళలో 'విషు', పంజాబ్‌లో 'వైశాఖీ', బెంగాల్లో పొయ్లా బైశాఖ్ ' అనే పేర్లతో ఉగాది జరుపుకుంటారు. రెండు మూడు రోజుల ముందు నుంచే పండగ పనులు మొదలవుతాయి. ఉగాది రోజు పొద్దున్నే ఇంటిని శుభ్రం చేసుకుంటారు. తైల అభ్యంగన స్నానం చేసి గుమ్మానికి మామిడి తోరణాలు, వేపాకు తోరణాలు కడతారు. కొత్త బట్టలు వేసుకొని కొత్త కుండ కొనడంతో సందడి మొదలవుతుంది. ఒకవైపు పచ్చడి తయారు చేస్తుంటే..మరోవైపు వేడివేడిగా భక్ష్యాలు తయారవుతుంటాయి. ఉగాది పచ్చడి...వంటలు ఇష్టమైన దేవునికి నైవేద్యంగా పెట్టి కొత్త సంవత్సరం అంతా శుభం కలగాలని కోరకుంటారు. తర్వాత ఇంటిల్ల పాది పరగడపున ఉగాది పచ్చడి తిని, తర్వాత.. భక్ష్యాలు తింటారు. కొత్త పనులు, కొత్త వ్యాపారాలు కూడా ఉగాది నాడు మొదలు పెడుతుంటారు కొందరు. ఉగాది రోజు పంచాంగ శ్రవణం చేస్తారు. ఈ పంచాంగ శ్రవణం వినడం పట్ల ఈ సంవత్సరంలో జరగబోయే మంచి చెడులతో పాటు పరిణామాలు తెలుసుకుంటారు. కలియుగంలో నక్షత్ర ఫలితాలతో పాటు రాశిఫలాలు.. ఆదాయ వ్యయాలు, రాజపూజ్య అవమానాలు తెలుసుకుంటారు. ఇది జాగ్రత్తగా నడుచుకోవడానికి ఉపయోగపడుతుంది.

# కొత్త జీవితం ప్రారంభానికి సూచిక

**సంప్రదాయబద్ధంగా పండగ జరుపుకోవడం ఆనవాయితీ**

యాదగిరిగుట్ట,మార్చి18అక్షరం న్యూస్ - :

:ఉగాది పండుగ తెలుగు వారి జీవితాల్లో కొత్త ఆశలను నింపే పండగు. సంస్కృతి.. సంప్రదాయాలకు.. ధర్మబద్ద జీవన విధానాన్ని ప్రారంభించిన రోజు. ఇలాంటి ముఖ్యమైన రోజున మన జీవితాలను ఆధ్యాత్మిక పరంగా.. సేవా పరంగా ఎన్నో కార్యక్రమాలు చేయాలని పండితులు చెబుతున్నారు. చైత్ర శుద్ధ పాడ్యమి తిథి ఉదయం 6.53 గంగలకు ప్రారంభమవుతుంది. పాడ్యమి తిథి మార్చి 20 ఉదయం 04:54 గంటలకు ముగుస్తుంది. కావున పండితులు తెలిసిన వివరాల ప్రకారం ఉదయం సమయంలో పాడ్యమి తిథి ప్రాబల్యం ఉండటం వల్ల మార్చి 19నే ఉగాది పర్వదినంగా భావిస్తారు.ఉగాది రోజున ప్రాత: కాలంలో కాలకృత్యాలు తీర్చుకొని ఇంటిని శుభ్రం చేసుకోవాలి. తరువాత ఇంటి గుమ్మాలకు మామిడి తోరణాలు కట్టి.. గడపలను పసుపు.. కుంకుమతో అలంకరించాలి. పూజా మందిరంలో కలశాన్ని ఏర్పాటు చేసుకోవాలి. కుటుంబంలో కలశాన్ని ఏర్పాటు చేసుకొనే ఆచారం లేకపోతే అవసరం లేదు. కుల దైవాన్ని ఆవాహన చేసుకోవాలి. ముందుగా కొత్త సంవత్సరానికి సంబంధించిన సంకల్పాన్ని చెప్పుకొని.. గణపతి పూజ చేసుకొని.. విష్ణుమూర్తిని.. లక్ష్మీదేవిని.. పరమేశ్వరునికి పూజలు చేయాలి. షోడసోపచార పూజలు చేసి.. ధూపం.. దీపం.. హారతి తరువాత ఉగాది పచ్చడిని స్వామివారికి నివేదించి ప్రసాదంగా తీసుకోవాలి. ఉగాది పచ్చడిని నైవేద్యంగా సమర్పిం చడం ద్వారా జీవన తత్వాన్ని గుర్తుచేసుకుంటారు. తరువాత మహానివేద్యం సమర్పించాలి. ఈ విధంగా చేయడం ఎంతో కాలంగా వస్తున్న ఆచారం.. ఇంట్లో పూజ అనంతరం... దగ్గరలోని దేవాలయానికి వెళ్లాలి. ఉగాది రోజున పంచాంగ శ్రవణం వినాలి. ఇది ఒక ప్రాచీన ఆచారమని పండితులు చెబుతున్నారు. పంచాంగం అనేది తిథి, వారం, నక్షత్రం, యోగం, కరణం వంటి 5 ముఖ్య అంశాలను వివరిస్తుంది. కొత్త సంవత్సరంలో జరిగే ఖగోళ మార్పులు .. వాటి ప్రభావాలను తెలియజేస్తాయి. పంచాంగ శ్రవణం ద్వారా ఆ సంవత్సరంలో వర్షపాతం, వ్యవసాయం, ఆర్థిక పరిస్థితులు, రాజకీయ స్థితిగతులు, సామాజిక శాంతి వంటి అంశాలపై సంక్షిప్త అవగాహన లభిస్తుంది. తరువాత బ్రాహ్మణులకు వస్త్రదానం .. దక్షిణ తాంబూలం ఇచ్చి.. వారి ఆశీర్వాదాలను తీసుకోవాలి.

తెలుగు పంచాంగం ప్రకారం మొత్తం 60 సంవత్సరాలు ఉంటాయి. ఇవే పునరావృతమవుతుంటాయి. ఈ ఏడాది 2026 లో మార్చి 19న కొత్త తెలుగు సంవత్సరం పరాభవనామ సంవత్సరం ప్రారంభమవతుంది. పరాభవం అంటే లోపాలను అధిగమించి ఉన్నత స్థితిని చేరుకొనే సమయాన్ని సూచిస్తుందని పండితులు చెబుతున్నారు. కొత్త సంవత్సరంలో ఆధ్యాత్మికత.. వినయం.. ఆత్మపరిశీలన.. సేవాగుణాన్ని వృద్ధి చేసే సందేశాన్ని ఇస్తుంది.

## ఐ-ప్యాక్ కార్యాలయంపై ఇడి దాడులు

**మమత అడ్డుకోవడంపై సుప్రీం సీరియస్**

న్యూఢిల్లీ,మార్చి18 (అక్షరం న్యూస్ - : కోల్‌కతాలోని ఐ-ప్యాక్ కార్యాలయంపై ఇటీవల ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడులు జరిపిన సమయంలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ జోక్యం చేసుకోవడంపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఇది హర్షించదగిన పరిణామం కాదని పేర్కొంది. ఇలాంటి అసాధారణ పరిస్థితుల్లో కేంద్ర ఏజెన్సీని ఎలాంటి పరిష్కారం లేకుండా వదిలేయవచ్చా అని అత్యున్నత న్యాయస్థానం ప్రశ్నించింది. మమతాబెనర్జీ జోక్యంపై ఈడీ వేసిన పిటిషన్‌పై న్యాయమూర్తులు ప్రశాంత్ కుమార్ మిశ్రా, ఎన్‌వీ అంజారియాతో కూడిన ధర్మాసనం బుధవారంనాడు విచారణ జరిపింది. 'రేపటి రోజు ఇలాంటి రైడ్స్ జరిగినప్పుడు మరో ముఖ్యమంత్రి జోక్యం చేసుకుంటే పరిస్థితి ఏమిటి? ఈడీని ఎలాంటి పరిష్కారం లేకుండా వదిలేయవచ్చా?' అని ధర్మాసనం సూటిగా ప్రశ్నించింది. ఎలక్షన్ కన్‌స్టలెన్సీ ఐ-ప్యాక్ అధిపతి ప్రతీక్ జైన్ నివానంపై దాడుల సందర్భంగా ముఖ్యమంత్రి చర్యలను ఈడీ తన పిటిషన్‌లో తప్పుపట్టింది.



ప్రతీక్ జైన్ నివాసం నుంచి ల్యాప్‌ట్యాప్, ఫోన్, పలు డాక్యుమెంట్లు తీసుకుని ఆమె వెళ్లిపోవడం పూర్తిగా అధికార దుర్వినియోగమే అవుతుందని పేర్కొంది. ముఖ్యమంత్రితో పాటు అమెతో ఉన్న అధికారులపై పోలీసు కేసు నమోదు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని సుప్రీంకోర్టును కోరింది. కాగా, ఈ కేసు విచారణను మార్చి 24వ తేదీకి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. బొగ్గు కుంభకోణానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో భాగంగా జనవరి 8న ప్రతీక్ జైన్ కార్యాలయంపై ఈడీ దాడులు జరిపింది. ముఖ్యమంత్రి మమతాబెనర్జీ హుటాహుటిన అక్కడికి రావడం, ఆయన నివాసం నుంచి ఒక ల్యాప్‌టాప్, ఫోన్, పల్కు÷ళ్లు తీసుకుని వెళ్లిపోవడంతో హైడ్రామా చోటుచేసుకుంది. మమతా బెనర్జీ చర్యలను ఈడీ తప్పుపట్టింది. ముఖ్యమంత్రి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించింది. అయితే ఈడీ దాడులు రాజ్యాంగ విరుద్ధమని మమతా బెనర్జీ తప్పుపట్టారు. అసెంబ్లీ ఎన్నికల వేళ తమ పార్టీ రాజకీయ వ్యూహం, అభ్యర్థుల జాబితా, రహస్య సమాచారాన్ని తెలుసుకు నేందుకే ఈడీతో ఈ దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు.

# లైఫ్ పార్ట్‌నర్ కోరుకునేది భర్త ఎదుగుదలే



టీమ్‌ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఇటీవలే దేశానికి పొట్టి ప్రపంచకప్‌ను అందించాడు. మార్చి 28 నుంచి జరగబోయే ఐపీఎల్ కోసం సన్నద్ధమవుతున్నాడు. ఈ క్రమంలో పీటీఐ వీడియోస్ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్నాడు. అందులో తన క్రికెట్ కెరీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. అలాగే తన భార్య దేవిషా తన క్రికెట్ కెరీర్ గమనాన్ని మార్చేసిందని చెప్పుకొచ్చాడు. జాతీయ జట్టుకు ఎంపికయ్యేలా తనను తీవ్రంగా శ్రమించేలా పురిగొల్పింది కూడా దేవిషాయేనని వెల్లడించాడు. తాను ప్రస్తుతం ఇంతటి స్థాయిలో ఉండడానికి కూడా ఆమే కారణమని ప్రశంసించాడు. తన భార్య దేవిషాను ఎంత పొగిడినా తక్కువేనని అభిప్రాయపడ్డాడు. సూర్యకుమార్ యాదవ్ తన భార్య దేవిషాతో జరిగిన ఆసక్తికర చర్చ గురించి వివరించాడు. "2016లో దేవిషాతో నాకు పెళ్లైంది. అప్పుడు నేనే ఐపీఎల్‌లో కేకేఆర్ తరఫున ఆడుతున్నాను. గేమ్‌ను ఆస్వాదిస్తున్నాను. అంతా సజావుగా సాగుతోంది. అయితే నేను 2018లో ముంబయి ఇండియన్స్ ఫ్రాంచైజీకి మారేంత వరకు దేవిషా నా కెరీర్‌ను, దినచర్యను గమనిస్తూ వచ్చింది. అప్పుడు నాకు ఒక ప్రశ్న వేసింది. 'ఐపీఎల్‌లో నీతోపాటు ఆడే నీ వయసు వాళ్లలో చాలామంది ఇప్పుడు భారత్ తరఫున ఆడుతున్నారు. నీ మనసులో ఏముంది?' అని దేవిషా ప్రశ్నించింది. అప్పుడు నేను 'నాకు కూడా టీమ్‌ఇండియా తరఫున ఆడాలని ఉంది' అని చెప్పాను. 'ఎలా ఆడుతావు?' అని దేవిషా నన్ను అడిగింది" అని భారత జట్టు టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వెల్లడించాడు. నా భార్య దేవిషాతో ఒక చక్కని సంభాషణ జరిగింది. వాదనేం కాదు. కేవలం చర్చ మాత్రమే. అప్పుడు నేను భారత్ తరఫున ఆడాలనుకుంటే ఏం చేయాలని ఆలోచించాను. అది ఎలా అని ఆలోచించుకున్నాను. డైట్, ఫ్రెండ్స్‌తో వీకెండ్స్, శని-ఆదివారాలు విశ్రాంతి, సోమవారం నుంచి శుక్రవారం వరకు పని వంటి చాలా విషయాలలో రాజీ పడ్డాను. 2018లో నేను ఐపీఎల్‌లో ముంబయి ఇండియన్స్ తరఫున (512 పరుగులు) చేశాను. అలాగే దేశీయ క్రికెట్‌లో కూడా రాణించాను. ఆ తర్వాతి 2019, 2020లో కూడా ముంబయి తరఫున ఓపెనింగ్ చేశాను. ఆటను ఆస్వాదించాను. ఐపీఎల్ 2020 సీజన్ మరింత అద్భుతంగా సాగింది. ఫినిషర్‌గా 480 పరుగులు చేశాను. ఆ తర్వాత 2021లో నేను టీమ్‌ఇండియాకు ఎంపికయ్యానని అన్నారు. దేవిషా తెర వెనుక తనకు అండగా నిలిచిందని సూర్య అన్నాడు. తనకు నిజానిజాలు చెప్పడంలో ఆమె తెర వెనుక చాలా ప్రభావం చూపిందని వెల్లడించాడు. జీవిత భాగస్వామి ఎల్లప్పుడూ కోరుకునేదంతా భర్త ఎదుగుదలేనని చెప్పుకొచ్చాడు. కొన్నిసార్లు తన భార్య దేవిషా చాలా కఠినంగా కూడా ఉందని పేర్కొన్నాడు. తాను ఈ రోజు ఇంతటి స్థాయిలో ఉన్నానంటే కారణం ఆమెతో జరిపిన సంభాషణల వల్లేనని తెలిపాడు. "నా భార్య నాకు క్రికెట్‌కు సంబంధించిన సలహాలు మాత్రమే ఇవ్వలేదు. జీవితానికి సంబంధించిన చాలా విషయాలు చెప్పింది. నేను ఎలా ఉండాలి? ఏమి చేయాలి? విపత్కర పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలి? తదితర విషయాల్లో సలహాలు ఇచ్చింది. మనం ఎంతగొప్ప విజయం సాధించినా ఎప్పుడూ వినయంతో ఒదిగి ఉండాలి. వాస్తవాలకు దగ్గరగా ఉండాలి. అందుకే నేను చాలా సింపుల్‌గా ఉంటాను. ఇంట్లో నేను సూపర్‌స్టార్ సూర్యకుమార్ యాదవ్‌ను కాదు. కేవలం సూర్యను మాత్రమే. క్రికెట్‌ను ఇంటికి తీసుకురావద్దని నా భార్య దేవిషా నాకు చెప్పింది. భోజనం చేసిన తర్వాత ప్లేట్‌ను సింక్‌లో వేస్తాను. ఇలాంటి చిన్న చిన్న విషయాలే మన జీవితానికి మరింత విలువను పెంచుతాయి" అని సూర్య అభిప్రాయపడ్డాడు. ఇటీవల జరిగిన టీ20 ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్‌లో అర్ష్‌దీప్ సింగ్- డారిల్ మిచెల్‌కు మధ్య జరిగిన వివాదంపైనా సూర్య స్పందించాడు. అర్ష్‌దీప్ విసిరిన బంతి మిచెల్‌కు తగిలిందని, ఆ తర్వాత తాను మంచి నాయకత్వానికి ఒక ఉదాహరణగా నిలవాలనే ఉద్దేశ్యంతో కివీస్ ప్లేయర్ డారిల్ మిచెల్‌కు వ్యక్తిగతంగా క్షమాపణ చెప్పినట్లు వెల్లడించాడు. "ఆవేశంలో కొన్నిసార్లు ఇలా జరుగుతూ ఉంటుంది. ఆ సమయంలో ఏం జరుగుతుందో మనకు పూర్తిగా అర్థం కాదు. కానీ తర్వాత నేను పాజీ(అర్ష్‌దీప్)తో ఇలా చేయకూడదని చెప్పాను. అప్పుడు పాజీ మిచెల్‌తో మాట్లాడారు. ఆ వివాదం సరదాగా ముగిసిపోయింది" అని సూర్య పేర్కొన్నాడు. టీ20 వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌లో అర్ష్‌దీప్ విసిరిన బంతి కివీస్ బ్యాటర్ డారిల్ మిచెల్‌కు తలిగింది. ఈ కారణంతో అర్ష్‌దీప్‌కు మ్యాచ్ ఫీజులో 15శాతం కోత విధించింది ఐసీసీ. అలాగే డీమెరిట్ పాయింట్‌ను కూడా విధించింది. మ్యాచ్ ముగిసిన అనంతరం మిచెల్‌కు అర్ష్‌దీప్ బహిరంగ క్షమాపణ చెప్పాడు.

## వైభవ్ గేమ్‌ప్లాన్ రివీల్ చేసిన శాంసన్

2026 ఐపీఎల్ ప్రారంభానికి రోజులు దగ్గరపడుతున్నాయి. ఇదే నెల 28న కొత్త సీజన్ గ్రాండ్‌గా షురూ కానుంది. ఈ క్రమంలో మరోసారి అందరి చూపు యువ సంచలనం వైభవ్ సూర్యవంశీపైనే నెలకొంది. గతేడాది ఐపీఎల్?లో అరంగేట్రం చేసి విధ్వంసం సృష్టించిన ఈ చిచ్చరపిడుగుపై ఈసారి భారీగా అంచనాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో వైభవ్ గురించి శాంసన్ ఓ ఆసక్తికర విషయం బయట పెట్టాడు. మార్చి 15న బీసీసీఐ దిల్లీ వేదికగా నమన్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించింది. ఈ ఈవెంట్?లో ఇటీవల వరల్డ్?కప్ సాధించిన మహిళల, పురుషుల జట్లను సన్మానించారు. వైభవ్ సూర్యవంశీ కూడా ఈ కార్యక్రమానికి వచ్చాడు. అతడు తన సీనియర్లు హార్దిక్ పాండ్య, అభిషేక్ శర్మ, సంజు శాంసన్?తో కలిసి క్వశ్చన్ సెషన్?లో పాల్గొన్నాడు. అందులో వైభవ్?కు హోస్ట్ ఆసక్తికర ప్రశ్నలు అడిగాడు. ఐపీఎల్?లో తాను ఎదుర్కొన్న తొలి బంతి ఎక్కడికి వెళ్లింది అని అడగ్గా, 'లఖ్?నవూ సూపర్ జెయింట్స్?పై డెబ్యూ మ్యాచ్ ఆడాను. ఆ మ్యాచ్?లో నేను ఎదుర్కొన్న తొలి బంతినే కవర్స్ మీదుగా సిక్స్? కొట్టాను' అని వైభవ్ రిప్లై ఇచ్చాడు. 'అయితే మీ కోచ్ ఇక్కడే ఉన్నాడు (రాహుల్ ద్రవిడ్?ను ఉద్దేశిస్తూ). ఆయన టెస్టుల్లో ఓపిగ్గా ఆడుతూ రెండు రోజులు కూడా బ్యాటింగ్ చేయగలడు. అలాంటిది నువ్వు తొలి బంతినే సిక్స్? కొడతానని చెప్పినప్పుడు ఆయన రియాక్షన్ ఏంటి?' అని అడిగాడు. దీనికి వైభవ్ సమాధానం చెబుతుండగా, అక్కడే ఉన్న శాంసన్ మధ్యలో కల్పించుకొని వివరంగా చెప్పాడు. "లఖ్?నవూతో మ్యాచ్ ముందు రోజు ద్రవిడ్ సర్ నన్ను, వైభవ్?ను రూమ్?కు పిలిచాడు. 'వైభవ్ చాలా చిన్నపిల్లవాడు. ఎలా ఆడాలి ఎలా ముందుకెళ్లాలో మనం అతడికి చెప్పాలి' అని సర్ అన్నాడు. వెంటనే 'వైభవ్ నీ గేమ్ ప్లాన్ ఏంటి?' అని రాహుల్ సర్ అతడిని అడిగాడు. దీనికి అతడు 'ప్లాన్ అంటూ ఏమీ లేదు సర్, అవకాశం వస్తే తొలి బంతినే గాల్లోకి లేపేయడమే' అని చెప్పాడు. అతడు వీడియో గేమ్ ఆడుతున్నాడా? ఏంటి అని నేను అప్పుడే అనుకున్నా" అని శాంసన్ నవ్వుతూ వైభవ్ అరంగేట్రం కంటే ముందు జరిగిన సంభాషణను షేర్ చేసుకున్నారు.

# థియేటర్ థ్రిల్ ఎంజాయ్ చేయండి

### దురంధర్ దర్శకుడు ఆదిత్యధర్ లేఖ

ధురంధర్ 2' కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న తెలుగు అభిమానులకు బ్యాడ్ న్యూస్. మార్చి 19న మూవీ విడుదల నేపథ్యంలో ఒకరోజు ముందుగానే ప్రీమియర్స్ ప్రదర్శిస్తున్న సంగతి తెలిసిందే. హిందీతో పాటు దక్షిణాది భాషల్లో ఈ మూవీని విడుదల చేస్తున్నారు. 'ధురంధర్: ది రివెంజ్' ప్రీమియర్‌ను తెలుగులో చూడాలని టికెట్ బుక్ చేసుకున్న అభిమానులకు నిరాశ ఎదురైంది. పలు మల్టీప్లెక్స్‌లు, సింగిల్ స్క్రీన్ థియేటర్లు ప్రీమియర్స్‌ను క్యాన్సిల్ చేశాయి. టికెట్లు బుక్ చేసుకున్న వారికి అమౌంట్ రిఫండ్ కూడా చేశాయి. సాంకేతిక సమస్యలతో తెలుగు వెర్షన్ ప్రీమియర్‌ను రద్దు చేసినట్లు తెలుస్తోంది. గురువారం యథాతథంగా హిందీతో పాటు, తెలుగులోనూ ప్రదర్శించనున్నట్లు సమాచారం. మరోవైపు దర్శకుడు ఆదిత్య ధర్ అభిమానులతో ఆసక్తికర విషయం పంచుకున్నారు. సినిమా చివరివరకూ చూడమని సూచించారు. ఎండ్ క్రెడిట్స్ పడేవరకూ థియేటర్‌లోనే ఉండాలన్నారు. ఈ పోస్ట్‌తో మరో అంశం తెర పైకి వచ్చింది. 'పార్ట్ 3' ఉంటుందంటూ సినీ ప్రియులు పోస్టులు పెడుతున్నారు. 'ప్రియమైన 'ధురంధర్' ఫ్యామిలీ.. సినిమాను మీరెంతో ప్రేమించారు. ప్రతి చిన్న అంశాన్నీ గమనించి, గుర్తించి మెచ్చుకున్నారు. మళ్లీ మళ్లీ చూసి, ఎవరూ గుర్తించలేరనుకున్న అంశాలను కూడా గుర్తించారు. ఈ అందమైన, అంచనా వేయలేని ప్రయాణంలో మా సినిమా మీది అయింది. ఆ తర్వాత దేశానిది.. ప్రపంచానిది కూడా అయింది. ఒక ఫిల్మ్‌మేకర్‌కు ఇదొక గొప్ప గిఫ్ట్. 'ధురంధర్: ది రివెంజ్'తో మిమ్మల్ని ఆశ్చర్యపరుస్తాం. మిమ్మల్ని భావోద్వేగానికి గురి చేస్తాం. సిద్ధంగా ఉండండి. స్నేహితులు, కుటుంబం ఇలా అందరితో కలిసి ప్రతి ట్విస్ట్, ఎమోషన్ థియేటర్‌లోనే అనుభూతి చెందండి. మొబైల్ స్క్రీన్‌లో దానిని ఆస్వాదించలేరు. నా విన్నపం ఏంటంటే, దయచేసి సినిమా చూసిన తర్వాత ట్విస్ట్‌లన్నీ చెప్పేయకండి. సినిమా చూసే వారికీ ఆ అనుభూతిని ఉంచండి. ఎండ్ క్రెడిట్ టైటిల్స్ పూర్తయ్యే వరకూ సీట్ల నుంచి లేచి వెళ్లిపోకండి' అని దర్శకుడు ఆదిత్య ధర్ లేఖలో పేర్కొన్నారు. భారతీయ సినీ పరిశ్రమలో సరికొత్త రికార్డులను లిఖించిన 'ధురంధర్' చిత్ర సృష్టికర్త ఆదిత్య ధర్ తాజాగా తన అభిమానులను ఉద్దేశించి ఒక బహిరంగ లేఖను విడుదల చేశారు.

# సన్‌రైజర్స్ 22న ఈవెంట్ కోసం ఫ్రీ టిక్కెట్లు



ఐపీఎల్ 2026 సీజన్ ఉత్సాహంలో ఉన్న సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ ఆరెంజ్ ఆర్మీ అభిమానులకు ఒక అద్భుతమైన అవకాశం కల్పిస్తోంది. సన్‌రైజర్స్ తారలను అత్యంత దగ్గరగా కలుసుకునేందుకు 'మీట్ ద రైజర్స్' పేరుతో ఒక ప్రత్యేకమైన ఈవెంట్‌ను నిర్వాహకులు ప్లాన్ చేశారు. ఈ భారీ కార్యక్రమం మార్చి 22న హైదరాబాద్ నగరంలో అట్టహాసంగా జరగనుంది. ఈ విషయాన్ని టీమ్ మేనేజ్మెంట్ అధికారిక సోషల్ మీడియా పేజీ ద్వారా వెల్లడించారు. ఎప్పుడూ టీవీల్లో లేదా స్టేడియం స్టాండ్స్‌లో చూసే తమ అభిమాన ఆటగాళ్లతో ముఖాముఖి మాట్లాడేందుకు ఈ మీట్ అండ్ గ్రీట్ ఈవెంట్ ఒక అరుదైన వేదికగా నిలవనుంది. ఈ కార్యక్రమానికి ఉచిత ప్రవేశం కల్పిస్తున్నప్పటికీ, కేవలం 1000 మంది అదృష్టవంతులైన అభిమానులకు మాత్రమే ఇందులో పాల్గొనే అద్భుత అవకాశం దక్కుతుంది. ముందుగా రిజిస్టర్ చేసుకున్న మొదటి వెయ్యి మందికి ఈ ఉచిత పాస్‌లు లభిస్తాయి. ఆరెంజ్ ఆర్మీ ఫ్యాన్స్ అంతా ఈ అద్భుత క్షణాల కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సన్‌రైజర్స్ అధికారిక సోషల్ మీడియా ఖాతాల్లో రేపు ఉదయం పోస్ట్ చేసే ప్రత్యేక లింక్‌పై క్లిక్ చేసి, యాప్‌లో సూచించిన విధంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలి. ఇక్కడ గమనించాల్సిన అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే.. ఒక్కో వ్యక్తికి కేవలం ఒక టికెట్ మాత్రమే కేటాయిస్తారు. పరిమిత సంఖ్యలో పాస్‌లు అందుబాటులో ఉన్నందున, బుకింగ్ ఓపెన్ అయిన వెంటనే త్వరపడి టికెట్‌ను దక్కించుకోవాలి. మార్చి 22న జరగనున్న ఈ కార్యక్రమం అభిమానులు, ఆటగాళ్ల మధ్య బంధాన్ని మరింత దృఢం చేయనుంది. సన్‌రైజర్స్ ఆటగాళ్లతో సరదాగా ముచ్చటించడం, వారితో సెల్ఫీలు దిగడం, పంచుకున్న మధురమైన జ్ఞాపకాలను పదిలపరుచుకునేందుకు ఫ్యాన్స్‌కు ఇదొక అద్భుత వేదిక. రాబోయే ఐపీఎల్ సీజన్ కోసం ఆరెంజ్ ఆర్మీకి మరింత జోష్ నింపేలా ఫ్రాంచైజీ ఈ ఈవెంట్‌ను భారీ స్థాయిలో ప్లాన్ చేస్తోంది. భద్రతా కారణాల దృష్ట్యా ఈవెంట్ జరగబోయే కచ్చితమైన వేదిక వివరాలను నిర్వాహకులు బహిర్గతం చేయలేదు. టికెట్ కన్ఫర్మ్ అయిన అభిమానులకు మాత్రమే వేదిక వివరాలను నేరుగా తెలియజేస్తారు. ఇంకెందుకు ఆలస్యం.. వెంటనే డిస్ట్రిక్ట్ యాప్ డౌన్‌లోడ్ చేసుకుని రేపు ఉదయం 11:30 గంటలకు మీ అదృష్టాన్ని పరీక్షించుకోండి.

## ఉస్తాద్ ప్రీ ఈవెంట్‌లో కుల ప్రస్తావన

### క్షమాపణలు చెప్పిన పార్థీబన్



'ఉస్తాద్ భగత్ సింగ్' ఈవెంట్‌లో తన స్పీచ్‌లో ఉపయోగించిన పదాలపై నటుడు, దర్శకుడు పార్తిబన్ క్షమాపణలు చెప్పారు. హరీశ్ శంకర్ దర్శకత్వంలో పవన్ కల్యాణ్ హీరోగా తెరకెక్కిన ఈ చిత్రం 19న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో ఇటీవల ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో విలన్‌గా నటించిన పార్తిబన్ ఆ ఈవెంట్‌లో మాట్లాడిన స్పీచ్‌పై విమర్శలు వచ్చాయి. తనను తాను వేదికపై పరిచయం చేసుకుంటూ కులం పేరును ప్రస్తావించారు. అలా మాట్లాడినందుకు క్షమాపణలు చెబుతూ తాజాగా పోస్ట్ పెట్టారు. నేను తప్పు చేస్తే వెంటనే సరిదిద్దుకునే వ్యక్తిని. నిజం చెబుతున్నాను.. ఉద్దేశపూర్వకంగా అలా మాట్లాడలేదు. నేను కులవ్యవస్థను తప్పుపడుతూ ఎన్నో సినిమాలు చేశాను. అలాంటి నేను ఉద్దేశపూర్వకంగా ఎందుకు మాట్లాడతాను. అనుకోకుండా తప్పు జరిగింది. స్పీచ్ మధ్యలో నోరు జారాను. ఇన్నేళ్ల నా అనుభవంలో ఇలా కులం పేరు ప్రస్తావించడం ఇదే మొదటిసారి. మరోసారి ఇలా జరగకుండా జాగ్రత్త పడతాను' అని పార్తిబన్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.

## షోలేను వందరెట్లు మించిన మూవీ

### 'ధురంధర్ 2' పై ఆర్జీవి రివ్యూ




'ధురంధర్ 2' కోసం ఎదురుచూస్తోన్న ప్రేక్షకుల్లో జోష్ పెంచుతూ.. వారి అంచనాలను రెట్టింపు చేసేలా పోస్ట్ పెట్టారు దర్శకుడు రామ్ గోపాల్ వర్మ. 'ధురంధర్' మొదటిభాగం వచ్చినప్పటినుంచి వరుస పోస్టలతో చిత్రబృందంపై ప్రశంసలు కురిపిస్తోన్న ఆయన.. తాజాగా దీని రెండో భాగం చూసినట్లు వెల్లడించారు.'రాత్రి 'ధురంధర్ 2' చూశాను. ఆడియో, విజువల్ అన్నీ కట్టిపడేసేలా ఉన్నాయి. ఇది కచ్చితంగా 'షోలే' సినిమా కంటే వంద రెట్లు అద్భుతంగా ఉంది. బాక్సాఫీస్ వసూళ్లు, సామాజిక ప్రభావం, సినిమాటిక్ గ్రామర్ పరంగా ఈ చిత్రం ఒక కొత్త ఒరవడిని సృష్టిస్తుంది. ఇది మునుపటి సినిమా ప్రపంచాన్ని పూర్తిగా కనుమరుగు చేస్తుంది. 'మొఘల్-ఎ-ఆజం' వంటి గొప్ప చిత్రాల నుంచి ఇప్పటివరకు వచ్చిన సినిమాలన్నీ 'ధురంధర్ 2' ముందు కేవలం టీవీ సీరియల్స్ లాగే కనిపిస్తాయి. ఇది ఒక సినిమా మాత్రమే కాదు.. అంతకుమించి. ఒక కొత్త సినిమాటిక్ అనుభూతినిస్తుంది. భారతీయ సినీ పరిశ్రమను ప్రపంచస్థాయికి తీసుకెళ్తుంది అని అన్నారు. దర్శకుడు ఆదిత్యధర్ ప్రతిభను ప్రశంచారు.

## నాగ్ వందో సినిమాను రా కార్తీక్ మెప్పించేనా..



టాలీవుడ్‌లో ఇటీవల చర్చనీయాంశంగా మారిన చిత్రం 'మేడ్ ఇన్ కొరియా'. ఈ సినిమా విడుదల తర్వాత ప్రేక్షకుల నుంచి మిక్స్‌డ్ రెస్పాన్స్ రావడంతో దర్శకుడు రా కార్తిక్ పేరు ఇండస్ట్రీలో ట్రెండింగ్‌గా మారింది. ముఖ్యంగా ఈ సినిమా ఫలితం తర్వాత కింగ్ నాగార్జున అభిమానుల్లో కొంత గందరగోళ పరిస్థితి కనిపిస్తోంది. కారణం ఏమిటంటే, నాగార్జున కెరీర్‌లో మైలురాయిగా నిలిచే 100వ సినిమాను రా కార్తిక్ తెరకెక్కించనున్నాడు. 'మేడ్ ఇన్ కొరియా' చిత్రంలో భావోద్వేగాలు ఉన్నప్పటికీ కథలోని ఎమోషన్స్‌ను బలంగా చూపించడంలో దర్శకుడు కొంత వెనుకబడ్డారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో రా కార్తిక్ ప్రస్తుతం నాగార్జునతో కలిసి పనిచేస్తుండటం ఆసక్తికరంగా మారింది. నాగార్జున కెరీర్‌లో 100వ సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు ఉన్నాయి. యూనిక్ స్టోరీ టెల్లింగ్, థ్రిల్లింగ్ కథనాలతో తనదైన గుర్తింపు తెచ్చుకున్న రా కార్తిక్ ఈ సినిమాకు ఎలాంటి కథను సిద్ధం చేశారోనని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. కానీ 'మేడ్ ఇన్ కొరియా'కు వచ్చిన మిక్స్‌డ్ స్పందన తర్వాత అక్కినేని అభిమానుల్లో కొంత అనుమానం మొదలైంది. నాగార్జున వంటి సీనియర్ స్టార్‌కు 100వ సినిమా ఎంతో కీలకం కావడంతో కథ, దర్శకత్వం, నిర్మాణ విలువలు అన్నీ అత్యుత్తమంగా ఉండాలని అభిమానులు ఆశిస్తున్నారు.


# గ్రంథాల పరిజ్ఞానం లేని వారికే గ్రంథాలయ చైర్మన్ పదవా..?

- పార్టీలు మారిన నాయకులకే ప్రాధాన్యమంటూ సీనియర్ల అసంతృప్తి
- ఆలయ భూములు ఆక్రమించిన వారికి పదవులా...?

వరంగల్ జిల్లా/ మార్చ్ 18/ అక్షరం న్యూస్ – : వరంగల్ జిల్లాలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవిపై రాజకీయ కోలాహలం నెలకొంది. నామినేటెడ్ పదవుల కోసం పలువురు నాయకులు పైరవీలు చేస్తుండగా, పార్టీలు మారిన నాయకులకు ప్రాధాన్యం ఇవ్వడం పై కాంగ్రెస్ పార్టీ సీనియర్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గ్రంథాలయ పరిజ్ఞానం లేని వ్యక్తులకు చైర్మన్ పదవి కట్టబెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ విమర్శలు వినిపిస్తున్నాయి.






भारतीय गैर न्यायिक
सौ रुपये Rs. 100
100 ONE HUNDRED RUPEES
भारत INDIA
INDIA NON JUDICIAL
తెలంగాణ तेलंगाना TELANGANA
AS 550915
A. MANJULA

**TRUST DEED**

THIS TRUST DEED IS EXECUTED ON THIS 26th DAY OF JULY, 2022 AT WARANGAL.

BY

1) MEESALA PRAKASH, S/O. MEESALA BASWARAJAM, Age : 53 Yrs., Occu. : Business, R/o. H.No. 16-7-205, Dayanand Colony, Venkatarama Junction, Warangal City & Dist. Aadhar No. 6694 6549 3004

2) BANALA ELADEVI, W/O. MEESALA PRAKASH, Age : 48Yrs., Occu. : Govt. Employee, R/o. H.No. 16-7-205, Dayanand Colony, Venkatarama Junction, Warangal City & Dist. Aadhar No. 6200 7516 5220

3) MEESALA TEJASWINI, D/O. MEESALA PRAKASH, Age : 29Yrs., Occu. : Doctor, R/o. H.No. 16-7-205, Dayanand Colony, Venkatarama Junction, Warangal City & Dist. Aadhar No. 4789 4603 3691

(HEREIN AFTER CALLED THE FOUNDER TRUSTEES)

(Which expression shall mean and include wherever the context may so require all their heirs, executors, successors-in-interest and assigness etc.,)

### ఆలయ భూములపై ఆరోపణలు...

దయానంద్ కాలనీలోని కనకదుర్గ ఆలయానికి సంబంధించిన భూములను ట్రస్టు పేరిట అక్రమంగా మార్చి కుటుంబ సభ్యులను చేర్చుకుని పత్రాలు సృష్టించారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఆలయ ఆస్తులపై కుటుంబ పాలన కొనసాగుతోందని, కోట్ల రూపాయల విలువైన భూములను ఆక్రమించేందుకు ప్రయత్నాలు జరిగాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆలయ హుండీ లెక్కలు సక్రమంగా చూపించడం లేదని, భక్తులు సమర్పించిన కానుకలు స్వలాభానికి ఉపయోగిస్తున్నారన్న విమర్శలు కూడా వెల్లువెత్తుతున్నాయి. ఆలయ ప్రత్యేక కార్యనిర్వహణాధికారిగా వ్యవహరిస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అలాంటి వారికి గ్రంథాలయ చైర్మన్ పదవి కట్టబెట్టడం అన్యాయమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆరోపిస్తున్నారు.

### సీనియర్లకు అన్యాయం...?

గతంలో బీఆర్ఎస్‌లో ఉండి ప్రస్తుతం కాంగ్రెస్‌లో చేరిన నాయకులు ప్రజాప్రతినిధుల పేర్లు చెప్పుకుంటూ పదవుల కోసం పైరవీలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్లు విమర్శిస్తున్నారు. సంవత్సరాలుగా పార్టీ జెండా మోస్తున్న నాయకులను పక్కనపెట్టి, పార్టీలు మారిన వారికి పదవులు ఇవ్వడం సరైంది కాదని వారు అంటున్నారు.

### దేవాదాయ శాఖ జోక్యం చేసుకోవాలి.

దయానంద్ కాలనీలోని కనకదుర్గ ఆలయాన్ని దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకుని ఆలయ ఆస్తులను రక్షించాలని భక్తులు కోరుతున్నారు. అక్రమంగా ట్రస్టు పేరుతో రూపొందించిన పత్రాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఆలయ అభివృద్ధి కోసం దాతలు అందించిన నిధులపై కూడా విచారణ జరపాలని కోరుతున్నారు.

### సీనియర్లకే ప్రాధాన్యం ఇవ్వాలి.

పార్టీ పట్ల నిబద్ధతతో ఎన్నో సంవత్సరాలుగా పార్టీ కోసం పనిచేస్తున్న సీనియర్ నాయకులను గుర్తించి నామినేటెడ్ పదవులు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నారూ. అక్రమాల ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులకు పదవులు ఇస్తే పార్టీ ప్రతిష్ట దెబ్బతింటుందని వారు హెచ్చరిస్తున్నారు.

# సహనం, దానా గుణం నేర్పేదే ఉపవాసం

- స్థానిక బూడిది గడ్డలోని మదర్సా దారుల్ ఉలూమ్ లో ఘనం ఇఫ్తార్ విందు
- ఇఫ్తార్ విందులో పాల్గొన్న కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా





భద్రాద్ర కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ మార్చ్. 18/ అక్షరం న్యూస్: పవిత్ర రంజాన్ మాసం ప్రతీ ఒక్కరిలో సహనం, అన్యమత స్నేహభావం, నిరుపేదల పట్ల దానా గుణం నేర్పుతుందని మదర్సా దారుల్ ఉలూమ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మౌలానా కరీం ఉద్బోధించారు. బుధవారం స్థానిక బుద్ధిగడ్డ లోని మదర్సా దారుల్ ఉలూమ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మౌలానా కరీం అధ్యక్షతన జరిగిన ఇఫ్తార్ విందు లో ముఖ్యఅతిథిదులుగా కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా , రాష్ట మైనార్టీ నాయకులు నయీం ఖురేషీ, అక్షరం దిన పత్రిక చైర్మన్ అండ్ డైరెక్టర్ యాకుబ్ పాషా పాల్గొన్నారు. ఇఫ్తార్ విందు లో ముఖ్యఅతిథిదులుగా పాల్గొన్న అతిథులకు శాలువ కప్పి ఘనంగా సన్మానించి మౌలానా కరీం అనంతర మాట్లాడుతూ రంజాన్ మాసంలోనే దివ్య ఖురాన్ అవతరించిందని, యావత్ ముస్లిం సమాజం విరివిరిగా ఉపవాసాలు పాటించడమే కాకుండా , తమ సంపదలో కొంత భాగం నిరుపేదలకు జకాత్ రూపంలో సహాయం చేయాలని, రంజాన్ మాసం నేర్పిన ప్రతి విషయాన్ని మిగిలిన పదకొండు నెలలు తమ జీవితాలను మలచుకోవాలని ఉద్బోధించారు. జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా మాట్లాడుతూ రంజాన్ మాస శుభాలు ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని, యావత్ ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున మత పెద్దలు,ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.











## కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని కలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి..




న్యూఢిల్లీ/ మార్చ్ 18 / అక్షరం న్యూస్ – :

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, ఇతర ఎంపీలతో కలిసి బుధవారం ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. కొత్తగా రాజ్యసభకు ఎంపికైన వేం నరేందర్ రెడ్డిని పరిచయం చేశారు. పార్టీ మరో అగ్రనేత ప్రియాంక గాంధీని కూడా కలిశారు. ఈ సందర్భంగా వారిరువురితో భేటీ అయి పలు అంశాలపై చర్చించారు.

## త్వరలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు...


- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



హైదరాబాద్ / మార్చ్ 18/ అక్షరం న్యూస్ – :: జర్నలిస్టులను వేరు చేసే ఉద్దేశం కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తెలిపారు. నిజమైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. బ ు ద,ˇ ఎా ంˇ ం శా న న వ ు ం డ లి లో ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు విపక్ష సభ్యులు జర్నలిస్టు సమస్యలపై అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. అక్రిడిటేషన్ల విషయంలో ప్రభుత్వం తొలుత 252 జీవోను ఇచ్చిందని అయితే జర్నలిస్టు సంఘాల నుంచి వచ్చిన ప్రతిపాదనలతో ఆ జీవోను సవరించి ఇచ్చా మని తెలియజేశారు. అక్రిడిటేషన్ కార్డుల జారీ విషయములో కొంత మంది లేనిపోని అపో హలను సృష్టిస్తున్నారని, అందరికీ అక్రిడిటేషన్లు ఇవ్వాలనే ఉద్దేశంతో ఓ కమిటీని ఏర్పాటు చేశామని, ఇంకా ఏవైనా సవరణలు చేయాల్సిన అవసరం ఉంటే సర్క్యులర్ జారీ చేయడానికి కూడా ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. వచ్చే రెండు, మూడు నెల ల్లో డిజిటల్ మీడియా పాలసీని తీసుకు రాబోతున్నామని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ పాలసీ ఓ రూపానికి తీసుకువచ్చామని త్వర లోనే ఫైనల్ చేస్తామని వివరించారు. జర్నలిస్టు లకు ఇళ్ల స్థలాలు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నా మని, కోర్టుల్లో ఆటంకాలు లేకుండా ఇళ్ల స్థలాల పంపిణీ చేయడానికి కృషి చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పై ఇటీవల మహిళా దినోత్సవ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాలా స్పష్టంగా చెప్పారని అతి కొద్దిరోజుల్లోనే ఆ తీపి కబురు వినిపిస్తామన్నారు. జర్నలిస్టుల ఉద్యోగాల భద్రతా విషయంలో ఈ ప్రభుత్వం వెనకడుగు వేయబోదన్నారు.

## స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి



జనగామ జిల్లా/ రఘునాథ పల్లి /(అక్షరంన్యూస్) మార్చి 18 :

తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం సందర్భంగా.. మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గ ప్రజలకు “శ్రీ పరభావ” నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.తెలుగు వారి సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఉగాది పండుగకు సంప్రదాయబద్ధంగా ఆనందోత్సాహలతో స్వాగతం పలుకుదామని పేర్కొన్నారు. షడ్రుచుల ఉగాది పచ్చడిలోని తీపి, చేదు మాదిరిగానే కష్టం, సుఖం అనేవి జీవితంలో సహజమని తెలిపారు. ఈ కొత్త సంవత్సరంలో తెలుగు ప్రజలందరికీ మంచి జరగాలని, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మెరుగైన అభివృద్ధి సాధించి, దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్త సంవత్సరంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని అభిలషించారు. మన తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు చాటిచెప్పేలా ఉగాది పండుగను సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

## వ్యవసాయ అభివృద్ధి, రైతు సంక్షేమంపై

# లోక్‌సభలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి ఆవేదన..

- అశ్వరావుపేట లేదా దమ్మపేటలో కొబ్బరి బోర్డు కార్యాలయం ఏర్పాటు చేయాలి..
- బొగ్గు ఉత్పత్తి--దిగుమతుల అంశాలపై కూడా కేంద్రాన్ని ప్రశ్నించిన ఎంపీ..

న్యూఢిల్లీ / మార్చ్ 18/ అక్షరం న్యూస్ – :

న్యూఢిల్లీ: తెలంగాణలో వ్యవసాయ అభివృద్ధి, రైతుల సంక్షేమానికి సంబంధించిన పలు కీలక అంశాలను లోక్‌సభలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ప్రస్తావించారు. రైతుల ఆదాయం స్థిరీకరణ, మార్కెట్ భరోసా, మౌలిక వసతుల అభివృద్ధితో పాటు దేశంలో బొగ్గు ఉత్పత్తి, సరఫరా వ్యవస్థపై కూడా కేంద్రాన్ని ప్రశ్నించారు.

### భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలపై దృష్టి సారించండి..

తెలంగాణలో సుమారు 3,300 ఎకరాల్లో కొబ్బరి సాగు జరుగుతుండగా, ఇందులో భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లోనే అధిక విస్తీర్ణం ఉన్నట్లు ఎంపీ తెలిపారు. అశ్వరావుపేట లేదా దమ్మపేటలో కొబ్బరి అభివృద్ధి బోర్డు ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేయాలని కోరారు. రైతులకు సాంకేతిక సహాయం, నాణ్యమైన సాగు, మార్కెట్ అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు.

### వ్యవసాయానికి ప్రత్యేక మద్దతు అవసరం.

రాష్ట్రంలోని 14 ఫుడ్ ప్రాసెసింగ్ జోన్లను మెగా ఫుడ్ పార్క్‌లతో సమానంగా గుర్తించాలని సూచించారు. పీఎంకేఎస్ వై కింద మరింత ప్రోత్సాహం అందించాలని కోరారు. దీంతో రైతులకు ఆదాయం పెరగడంతో పాటు గ్రామీణ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని



తెలిపారు.

### మక్క రైతులను ఆదుకోండి..

రాష్ట్రంలో మొక్కజొన్న ఉత్పత్తి సుమారు 16.85 లక్షల మెట్రిక్ టన్నులు ఉన్నప్పటికీ, ధరలు కనీస మద్దతు ధర కంటే తక్కువగా ఉండటంతో రైతులు నష్టపోతున్నారని తెలిపారు. నాఫెడ్ ద్వారా కొనుగోళ్లు చేపట్టి మార్కెట్ స్థిరీకరణ చేయాలని కేంద్రాన్ని కోరారు.

### ఆయిల్ పామ్ రైతులకు రక్షణ కావాలి..

నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో సుమారు 97,400 హెక్టార్లలో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని పేర్కొన్నారు. క్రూడ్ పామ్ ఆయిల్ దిగుమతి సుంకం తగ్గింపుతో రైతులకు ధరలు పడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రామగుండం ఫర్టిలైజర్స్‌కు గ్యాస్ సరఫరా పెంచాలని ఎంపీ కోరారు.

### కౌలు రైతులు, వ్యవసాయ కూలీలకు న్యాయం చేయాలి.

కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయానికి కేటాయింపులు 3.47% నుంచి 2.63%కు తగ్గినట్లు పేర్కొన్నారు. దేశ జనాభాలో దాదాపు 46% మంది వ్యవసాయంపై ఆధారపడుతుండగా, జీడీపీలో వాటా కేవలం 16% మాత్రమే ఉందని తెలిపారు. పీఎం–కిసాన్ పథకంలో సుమారు 70 లక్షల మంది లబ్ధిదారులు తగ్గినట్లు ప్రస్తావించారు. కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు ఇంకా పథకం పరిధిలోకి రాకపోవడం అన్యాయమని విమర్శించారు.

### బొగ్గు ఉత్పత్తి పెరిగినా... దిగుమతులే ఆధారం.

దేశంలో బొగ్గు ఉత్పత్తి పెరుగుతున్నప్పటికీ, దిగుమతులపై ఆధారం పూర్తిగా తగ్గలేదని కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి లోక్‌సభలో తెలిపారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానంగా దేశంలో 18,713 మెగావాట్ల సామర్థ్యంతో 17 విద్యుత్ కేంద్రాలు పూర్తిగా దిగుమతి బొగ్గుపైనే నడుస్తున్నాయని వెల్లడించారు.

కోల్ ఇండియా లిమిటెడ్ సరఫరాలు 2020–21లో 596.2 మిలియన్ టన్నుల నుంచి 2024–25లో 781.1 మిలియన్ టన్నులకు పెరిగాయని తెలిపారు. 2026 మార్చి 12 నాటికి 122.46 మిలియన్ టన్నుల నిల్వలు ఉన్నట్లు వెల్లడించారు. బొగ్గు రవాణా మెరుగుదలకు 'కోల్ లాజిస్టిక్స్ ప్లాన్' అమలు చేస్తూ, 2030 నాటికి 33 కీలక రైల్వే ప్రాజెక్టులు పూర్తి చేయాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి వివరించారు.

# విద్యార్థుల పఠన సామర్థ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి..

- టేకులపల్లి మండలం పర్యటనలో జిల్లా కలెక్టర్ అంకిత్.

భద్రాద్రి కొత్తగూడెం/ టేకులపల్లి/ మార్చ్ 18/ అక్షరం న్యూస్ –:

జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం టేకులపల్లి మండలంలో విస్తృత స్థాయిలో ఆకస్మిక పర్యటన నిర్వహించారు. ఈ పర్యటనలో పదవ తరగతి పరీక్షలు, విద్యార్థుల పఠన సామర్థ్యం, పాఠశాల మౌలిక సదుపాయాలు, ప్రజలకు అందుతున్న వైద్య సేవల



నిర్వహణను సమగ్రంగా తనిఖీ చేశారు. ముందుగా టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ విధానం, విద్యార్థుల హాజరు శాతం, పర్యవేక్షణ చర్యలను సమీక్షించి, విద్యార్థులకు అందుతున్న మౌలిక సదుపాయాలపై సంబంధిత ఉపాధ్యాయుల నుండి వివరాలు పొందారు. ఈ పరీక్షా కేంద్రంలో 180 మంది విద్యార్థులు కేటాయించగా అందరూ హాజరయ్యారని అధికారులు కలెక్టర్ కు తెలిపారు. కలెక్టర్ అన్ని ఏర్పాట్లు సమగ్రంగా ఉండి ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించబడేలా చూడాలని సూచించారు. మాస్ కాపీయింగ్‌కు ఏవైనా అవకాశాలు ఉండకుండా



కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని, పరీక్షా పత్రాల నిర్వహణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టంగా ఆదేశించారు. అదనంగా, ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్షా కేంద్రాలకు అనుమతించరాదు అని హెచ్చరించారు. పాఠశాల భవనాలను పరిశీలించిన సందర్భంలో స్లాబ్ పెచ్చులు ఊడిపోవడం, ఆవరణలో పరిశుభ్రతలేమి ఉండటం గమనించి అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి, భవనాలకు అవసరమైన మరమ్మత్తులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పరీక్షల



సమయంలో విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ స్పష్టంగా సూచించారు. అనంతరం కోయగూడెం ప్రాథమిక బాలుర ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, తరగతి గదులను



సందర్శించారు. 9వ తరగతి విద్యార్థుల ఇంగ్లీష్, తెలుగు పాఠ్యపుస్తకాలను చదివించి, వారి పఠన సామర్థ్యాన్ని పరిశీలించారు. పాఠ్యాంశాలు చదవడంలో వెనుకబడిన విద్యార్థుల పరిస్థితిని గమనించి, ఉపాధ్యాయులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. , పఠన సామర్థ్యం విద్యార్థుల భవిష్యత్తుకు పునాది, కాబట్టి తక్షణ చర్యలు చేపట్టాలని, లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కలెక్టర్ పాఠశాల కిచెన్ షెడ్, వాటర్ ప్లాంట్, గ్యాస్ సిలిండర్లు, ఆర్ఓ ప్లాంట్ వంటి మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ఆర్ఓ ప్లాంట్లకు



అవసరమైన మరమ్మత్తులు చేయడం లేదా కొత్త వాటిని ఏర్పాటు చేసి, ప్రతి పాఠశాలలో సురక్షితమైన మంచినీరు అందించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వంటగదిలో పనిచేస్తున్న సిబ్బందితో మాట్లాడి ఆహార నాణ్యత, పరిశుభ్రతపై పర్యవేక్షణ చేశారు. ఈ పర్యటనలో భాగంగా, ముత్యాలంపాడు క్రాస్ రోడ్ వద్ద ప్రగతి ప్రణాళికలో లో భాగంగా 99 రోజుల



కార్యాచరణలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. శిబిరంలో అందుబాటులో ఉన్న వైద్యుల సంఖ్య, నిర్వహించిన వైద్య పరీక్షలు, లబ్ధి పొందిన రోగుల వివరాలను తెలుసుకున్నారు. సుమారు 200 మంది శిబిరాన్ని సందర్శించగా, 100 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించబడినట్లు వైద్యులు తెలిపారు.



బీపీ, షుగర్, ల్యాబ్ పరీక్షలు, గైనకాలజీ, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, పీడియాట్రిక్, డెంటల్, ఆప్తమాలజీ విభాగాల సేవలను కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. రోగులకు



అవసరమైన మందులు ఉచితంగా అందించడం, అవసరమైతే పై స్థాయి ఆసుపత్రులకు రిఫర్ చేయడం వంటి చర్యలు తీసుకున్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి శ్రీరామ్, తాసిల్దార్, ఎంపీడీవో, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, బోధన బోధన, బోధనేతర సిబ్బంది, మెడికల్ డాక్టర్ అధికారి వెంకటేష్, డాక్టర్ దేవా, సిహెచ్ఓ పార్వతి, టిహెచ్ఎన్ చంద్రకళ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హామీలను నేరవర్చడంలోకాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- బిజేపి జిల్లా అధ్యక్షుడు సొడ



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), మార్చి 18: అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీలను నేరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిజేపి జిల్లా అద్యక్షుడు సౌడ రమేష్ ఆరోపించారు. మోసపూరిత హామీలతో గద్దె నెక్కిన కాం గ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను పూర్తి స్థాయిలో తక్షణమే అమలు చేయాలని కోరుతూ బిజేపి నాయకులు బ ధవారం తహసీల్దార్ బైరెడ్డి రాజేష్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సౌడ రమేష్ మాట్లాడుతూ అర్హులైన నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి కల్పిస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు కొత్త పెన్షన్లు. అర్హులైన నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజేపి మండల అధ్యక్షుడు పుప్పాల వేణుకుమార్, జిల్లా నాయకులు కావటి ముత్యాలు, వెంకట రెడ్డి, శశిధర్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఉడుత రంజిత్, తిరుమల్ ప్రసాద్, ఆకుల రాంచందర్, దైతల రంజిత్, మేడిపల్లి వెంకటేశ్వర్లు, చెవ్వ రాజు తదితరులు పాల్గొన్నారు

## మసీదుకీ వంట సామాగ్రి అందజేసిన మాజీ సర్పంచ్



శంకరపట్నం/కరీంనగర్/మార్చి 18/అక్షరం న్యూస్ :-

శంకరపట్నం మండలం కరీంపేట గ్రామ మాజీ సర్పంచ్ వనపర్తి మల్లయ్య తల్లిదండ్రులు వనపర్తి మల్లమ్మ–రాజయ్య జ్ఞాపకార్థంగా కరీంపేట్ లోని మసీద్ కు ముందస్తుగా ఇఫ్తార్ విందుల కోసం సామూహిక వంటల కోసం అవసరమైన వంట సామాగ్రి,పెద్ద పెద్ద పాత్రలను మత సామరస్యానికి ప్రతీకగా మాజీ సర్పంచ్ వనపర్తి మల్లయ్య అందజేశారు. ఈ సందర్భంగా వనపర్తి మల్లయ్య రంజాన్, పండుగ సందర్భంగా మసీదుల వద్ద ఇటువంటి వంట ఏర్పాట్లు ముస్లిం సోదరుల ఐక్యతకు దోహదపడతాయి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు బసవయ్య గౌడ్ మాజీ ఉపసర్పంచ్ చింతం కుమారస్వామి, గ్రామశాఖ అధ్యక్షుడు రమేష్,ప్రజా ప్రతినిధులు అశోక్,అనిల్,హరీశ్,ప్రసాద్, దామోదర్, రాజయ్య, మల్లేశం, తిరుపతి ,భూమయ్య, స్వామి శంకరయ్య, భిక్షపతి ,గ్రామ ముస్లిం సోదర, సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నభోజనాన్నిపరిశీలించిన ఎంపీడీ వో : అతినారపు ప్రకాష్



కామారెడ్డిజిల్లా/ఎల్లారెడ్డి/మార్చ్18/అక్ష రంన్యూస్:

ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని స బ్దల్పూర్ గ్రామపంచాయతీలో అంగన్వాడీ కేంద్రంతో పాటుప్రాథమికపాఠశాలనుబుధ వారం ఎంపీడీవో అతినారపు ప్రకాష్ సంద ర్శించారు ఈ సందర్భంగా ఆయన పాఠశా ల అంగన్వాడికేంద్రంలో విద్యార్థుల మధ్యా హ్న భోజనాన్ని పరిశీలించారు అనంతరం పాఠశాలతోపాటుఅంగన్వాడికేంద్రం రిజిస్ట ర్ లను పరిశీలించారుఈ కార్యక్రమంలో ఆ యనతోపాటు గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ పంచాయతీకార్యదర్శితదితరులుఉన్నారు



# నవోదయ సీటు సాధించిన విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్




ఓదెల/ పెద్దపల్లి మార్చి 18(అక్షరం న్యూస్)
ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలోని వశిష్ఠ ఇంగ్లీష్ మీడియం స్కూల్ మరోసారి తన ప్రతిభను చాటుకుంది. 2025-26 విద్యా సంవత్సరానికి నిర్వహించిన నవోదయ ప్రవేశ పరీక్షల్లో ఈ పాఠశాలకు చెందిన విద్యార్థి వీరముట్టి తేజ్ (ఎస్. సతీష్) ప్రతిభ కనబరిచి నవోదయలో సీటు సాధించాడు. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థి కష్టపడి చదివి ఈ విజయాన్ని సాధించడం పట్ల గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మ్యాడగొని కిషన్ గౌడ్ మాట్లాడుతూ, విద్యార్థి పట్టుదల, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం వల్లే ఈ ఫలితం సాధ్యమైందన్నారు. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థి వీరముట్టి తేజ్‌ను పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. వశిష్ఠ




స్కూల్ నుంచి ప్రతి ఏడాది మెరుగైన ఫలితాలు రావడం పట్ల ప్రాంతంలో మంచి పేరు సంపాదించిందని తెలిపారు.

# నాణ్యమైన ధాన్యం కొనుగోలుకు పక్క ప్రణాళిక సిద్ధం

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- 334 కొనుగోలు కేంద్రాల ద్వారా యాసంగి ధాన్యం కొనుగోలు
- డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుంచి 2 కోట్ల 18 లక్షల వసూళ్లు
- పౌర సరఫరాల శాఖ పని తీరు పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి మార్చి-18 అక్షరం న్యూస్;
నాణ్యమైన ధాన్యం కొనుగోలుకు పక్క ప్రణాళిక సిద్ధం చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు.
బుధవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పౌర సరఫరాల శాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు
జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,
యాసంగి 2025-26 సీజన్ కు సంబంధించి దాదాపు 4 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 334 సెంటర్ల ద్వారా కొనుగోలు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని,
కోటి 12 లక్షల
59 వేల గన్నీ సంచులు మనకు అవసరం అవుతాయని, కొనుగోలు సెంటర్ లలో మౌలిక సదుపాయాల కల్పన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. 2024-25 వానాకాలం సంబంధించి 100 శాతము యాసంగీ సంభందించి 93 శాతము , 2025-26 వాన కాలము సంబంధించి 28 శాతము సీఎం ఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) పూర్తయిందని అన్నారు, 2014-15 నుండి 2023-24 సంవత్సరములకు సిఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) బకాయి పడిన 48 రైసు మిల్లులు గుర్తించి గత పది రోజులలో 2 కోట్ల 18 లక్షల రూపాయలు డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుండి వసూలు చేయడం జరిగిందని అన్నారు. పెండింగ్ బాకాయిలు త్వరితగతిన డిఫాల్ట్ రైస్ మిల్లర్ల చెల్లించాలని, లేని యెడల డిఫాల్ట్ రైస్ మిల్లర్ల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ఇప్పటి వరకు 5 రైస్ మిల్లులపై క్రిమినల్ కేసులో నమోదు చేసి రెవెన్యూ రికవరీ చట్టం అమలు చేయడం జరిగిందని, మిగిలిన మిల్లులపై కూడా తనిఖీలు నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి కే. శ్రీనాథ్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ ఎం. శ్రీకాంత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు



ఓదెల/పెద్దపల్లి మార్చి 18(అక్షరం న్యూస్)
ఓదెల మండలంలోని గూడెం గ్రామంలో స్థానిక సర్పంచి చిట్ల రామ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఇంటింటికి బోనాలు మరియు యాట పోతులతో శివ సతుల పూనకాలతో డప్పు సప్పులతో ఊరేగింపుగా పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకొని గ్రామస్తులను ప్రజలను చల్లంగా చూడాలని అదేవిధంగా వర్షాలు సమృద్ధిగా పడింది ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండి పాడిపంట పిల్లా పాప పాడిపంట గొడ్డు గోదా లను చల్లంగా చూడాలని అమ్మవారిని మొక్కుకోవడం జరిగిందని సర్పంచ్ తెలిపారు కార్యక్రమంలో సర్పంచ్ చిట్ల రాములు ముదిరాజ్ చిట్ల శ్రీనివాస్ ముదిరాజ్ మరియు వార్డ్ మెంబర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## పదవ తరగతి పరీక్ష ప్రశాంతం

- ... జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద
- పదవ తరగతి సెకండ్ లాంగ్వేజ్ పరీక్షకు (99.9%) మంది విద్యార్థులు హాజరు



పెద్దపల్లి ప్రతినిధి, మార్చి-18 అక్షరం న్యూస్;
జిల్లాలో పదవ తరగతి రెండ రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పదో తరగతి సెకండ్ లాంగ్వేజ్ పరీక్షలు జరిగాయని, ఈ పరీక్షకు (7489) మంది హాజరు కావాల్సి ఉండగా, (7480) మంది హాజరు కాగా,(9) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, 99.9 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని ఇట్టి పరీక్షకు సంబంధించి ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని జిల్లా విద్యాశాఖాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రంజాన్ నిత్యవసర వస్తువులు పంపిణీ చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్ పాషా,

- రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి.



భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం/ మార్చ్ 18/ అక్షరం న్యూస్ -
: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని పెనగడప జామియా మసీదులో పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని నిరుపేదలకు టిఎన్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యం లో రంజాన్ తోఫా తో పాటు నిత్యవసర వస్తువులు పంపిణీ చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్ పాషా మరియు రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ముస్లిం సోదరులు, సోదరీమణులకు రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుగడప సర్పంచ్ కారం రాములు ఉప సర్పంచ్ గోరె బాబు తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి విద్యానికేతన్‌లో ఘనంగా ముందస్తు ఉగాది సంబరాలు



పెద్దపల్లి టౌన్ మార్చి 18 అక్షరం న్యూస్
ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని గాయత్రి విద్యానికేతన్‌లో ముందస్తు ఉగాది సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉగాది పండుగ యొక్క ప్రాముఖ్యత, విశిష్టతను అధ్యాపకులు వివరించారు. "ఉగాది" అనగా నూతన సంవత్సరానికి ఆరంభమని, ప్రకృతి మరియు కాలచక్రంలో చోటుచేసుకునే మార్పులను అనుసరించి ఈ పండుగను జరుపుకుంటామని పిల్లలకు సులభంగా అర్థమయ్యే విధంగా తెలియజేశారు. ఉగాది పండుగలో ముఖ్యమైన ఉగాది పచ్చడి యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, దానిలోని పదార్థాలు జీవితం లోని ఆనందం, దుఃఖం, కోపం, ఆశ్చర్యం వంటి అనుభవాలకు ప్రతీకలని చెప్పారు. అనంతరం విద్యార్థుల చేతనే ఉగాది పచ్చడిని తయారు చేయించి, అందరికీ పంపిణీ చేశారు. ఇంకా ఈకార్యక్రమంలో భాగంగా చిన్నారులు ఉగాది పాటలు, భక్తి గీతాలపై నృత్య ప్రదర్శనలు చేసి ప్రేక్షకులను అలరించారు. చిన్నారుల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యానికేతన్ చైర్మన్ శ్రీనివాస్ కరస్పాండెంట్ రజిని మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

## హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అంగన్వాడీ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం

- హాజరైన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్




పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 18 (అక్షరం న్యూస్):
తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల కార్యాలయంలో సీడీపీవోలు, అంగన్వాడీ సూపర్వైజర్లకు హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ మాట్లాడుతూ ఫీల్డ్ స్థాయిలో పనిచేసే అంగన్వాడీ సిబ్బంది హెచ్ఐవీ వ్యాప్తి, నివారణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. భవిష్యత్తులో పుట్టబోయే శిశువులకు హెచ్ఐవీ సంక్రమణ జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత అవసరమని తెలిపారు. అంగన్వాడీ సిబ్బంది గ్రామ స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించి హెచ్ఐవీ నివారణలో కీలక పాత్ర పోషించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధాకర్ రెడ్డి, ఏఆర్టిఐ వైద్య అధికారి డాక్టర్ అలేఖ్య, ఐసీటీసీ పర్యవేక్షకుడు పీఆర్ శ్రీనివాస్, సీడీపీవోలు, సహాయ సీడీపీవోలు, అంగన్వాడీ సూపర్వైజర్లు, జిల్లా ఆసుపత్రి ఐసీటీసీ కౌన్సిలర్ జి. శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ ఫలితాల్లో మెరిసిన చైతన్య విశ్వభారతి స్కూల్ విద్యార్థి




పెద్దపల్లి టౌన్ మార్చి 18 అక్షరం న్యూస్
నవోదయ విద్యాలయ సమితి 2026 విద్యా సంవత్సరానికి గాను నిర్వహించిన ఫలితాలను మంగళవారం విడుదల చేసింది. ఈ ఫలితాల్లో జిల్లా స్థాయిలో హనుమంతునిపేటకు చెందిన విద్యార్థి గన్నబోయిన శ్రీ వాత్సవ 10వ ర్యాంకు సాధించి సత్తా చాటిండు. అత్యుత్తమ ర్యాంకు సాధించిన విద్యార్థిని చైతన్య విద్యా భారతి హై స్కూల్ పాఠశాల కరస్పాండెంట్ తిరునహరి లక్ష్మణస్వామి, ప్రిన్సిపల్ జ్యోతి మరియు ఉపాధ్యాయులు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని వారు అభిలాషించారు

## కార్మికులపై కక్షసాధింపు చర్యలు ఆపాలి

- పెద్దపల్లి కార్మిక అధికారిని పై కమిషనర్‌కు ఫిర్యాదు



పెద్దపల్లి టౌన్ మార్చి18 అక్షరం న్యూస్
పెద్దపల్లి కార్మిక అధికారిని హేమలత తీరుపై భవన నిర్మాణ కార్మికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కార్మికులకు న్యాయం చేయాల్సిన అధికారిణి, వారిని వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపిస్తూ బుధవారం హైదరాబాద్‌లోని టంగుటూరి అంజయ్య కార్మిక సంక్షేమ భవనంలో తెలంగాణ రాష్ట్ర లేబర్ కమిషనర్ పమేలా సత్పతికి దళిత బహుజన లేబర్ అసోసియేషన్ ప్రతినిధులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బొంకూరి కైలాసం మాట్లాడుతూ పెద్దపల్లి కార్మిక అధికారి హేమలత ప్రభుత్వం నుంచి కార్మికులకు రావాల్సిన ఆర్థిక సహాయాన్ని అడ్డుకుంటున్నారని ఆరోపించారు. భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన బెనిఫిట్ బిల్లులను వరుసగా తిరస్కరిస్తూ, అనవసరపు కొర్రీలతో ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోయారు. ఈ అంశంపై గతంలోనే ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉన్నతాధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా, వారు మందలించినా సదరు అధికారిణి తీరులో మార్పు రాలేదని పేర్కొన్నారు. గతంలో పెద్దపల్లి జిల్లా మంథనిలో విధులు నిర్వహించిన సమయంలో కూడా, కార్మికుల తరఫున మాట్లాడిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సహా పలు తప్పుడు కేసులు నమోదు చేయించారని, దీనివల్ల ప్రస్తుతం కార్మికుల్లో భయాందోళనలు నెలకొన్నాయని కైలాసం వివరించారు. కార్మికుల హక్కులను కాలరాస్తున్న కార్మిక అధికారిని తక్షణమే బదిలీ చేయాలని, పెండింగ్‌లో ఉన్న ప్రయోజనాలను కార్మికులకు అందేలా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ మానవత వెలుగు అవార్డు గ్రహీత దార మధు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ఆసుపత్రి నందు ప్రసవాలు అధికంగా జరిగేలా చర్యలు
- ఆస్పత్రిలో మెరుగైన వైద్య చికిత్స అందిస్తున్నందుకు సిబ్బందికి ప్రశంసలు
- పెద్దపల్లి పట్టణ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి మార్చి-18 అక్షరం న్యూస్;
జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నామని, వీటిని ప్రజలు సంపూర్ణంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కోరారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి పట్టణంలోని జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మాతా శిశు పేషెంట్స్ కి అందుతున్న సేవలు, రేడియాలజీ విభాగం, గైనకాలజీ విభాగం, లేబర్ రూమ్, ఆప్తామాలజీ విభాగం, ఆర్థోపెడిక్స్ విభాగం, ఫార్మసీ లను కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి గర్భిణీ స్త్రీలలో ప్రసవాలు దగ్గర ఉన్న మహిళలను ఈ.డీ.డీ క్యాలెండర్ ద్వారా గుర్తించి వారికి హెల్ప్ డెస్క్ ద్వారా ముందస్తుగానే ఫోన్ కాల్స్ చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. జిల్లా ఆసుపత్రిలో పనిచేసే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది విధిగా సూపరింటెండెంట్ అనుమతితో మాత్రమే సెలవుల పై వెళ్లాలని అన్నారు.

యూ.ఎస్.జి, టిఫా స్కానింగ్, ఓపి సేవల వివరాలు తెలుసుకున్న కలెక్టర్ పలు సూచనలు చేశారు. లేబర్ రూమ్లో శుభ్రత పాటించాలని అన్నారు. మేటర్ నటి వార్డులలో రోగులతో మాట్లాడుతూ మందులు సమయానికి అందుతున్నాయా, నర్సింగ్ సిబ్బంది స్పందన గురించి ఆరాధించిన కలెక్టర్ రోగులనుంచి వచ్చిన స్పందన పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆప్తామాలజి విభాగంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫాకో పరికరం పనితీరు గురించి కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ పరికరం ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉందని అవసరమైన ప్రజలు దీని ద్వారా అవసరమైన వైద్య సేవలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. నెలకు 60 నుంచి 70 వరకు ఆర్థోపెడిక్ ఆపరేషన్ ప్రభుత్వ ఆసుపత్రిలో విజయవంతంగా జరుగుతున్నాయని అన్నారు. ఫార్మసీ లో మందుల తరపున విధానం పై ఆరా తీశారు. ఫార్మసీ స్టాక్ క్రమ పద్ధతి ప్రకారం ఏర్పాటు చేయడం పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని వెయిటింగ్ ఏరియాలో రోగుల సౌకర్యార్థం సీటింగ్ సామర్థ్యం పెంచాలని, వ్యక్తిగత వస్తువులు పెట్టుకునేందుకు ప్రత్యేక సౌకర్యం కల్పించాలని కలెక్టర్ ఆర్ ఎం ఓ కు సూచించారు ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఆర్ఎంఓ డాక్టర్ విజయకుమార్ నర్సింగ్ సూపరింటెండెంట్ డాక్టర్ సాయి ప్రసాద్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మోడ్రన్ ఇఖ్రా స్కూల్లో ఘనంగా, ముందస్తుగా

# రంజాన్ మరియు ఉగాది పండుగ వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం/ మార్చ్ 18/ అక్షరం న్యూస్ -:
షడ్రుచుల జీవన పయనంలో కొత్త ఆశలు ఆశయాలతో నూతన సంవత్సరం పరాభవ నామ ఉగాది సంవత్సరానికి స్వాగతం పలుకుతూ,ప్రేమ, కరుణ, శాంతి, సహనం, దాతృత్వం, క్రమశిక్షణ సమానత్వం, సోదరభావం ధార్మిక చింతనలకు ప్రతిరూపం రంజాన్ పండుగ జరుపుకోబోతున్న వారికి ఈద్ ముభారక్ చెబుతూ, కొత్తగూడెం కార్పొరేషన్, 14 వ వార్డు లోని మోడ్రన్ ఇఖ్రా పాఠశాలలో కులమతాలకు అతీతంగా ఉపాధ్యాయుని , ఉపాధ్యాయులు. విద్యార్థిని, విద్యార్థులు ఆనందోత్సాహాలతో పండుగ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పర్వీన్ సుల్తానా మాట్లాడుతూ, భిన్న కులాలు విభిన్న మతాలు సంస్కృతుల సమ్మేళనం మన భారత దేశం. ఇక్కడ అనునిత్యం ఏదో ఒక పండుగ సందడి చేస్తూనే ఉంటుంది. ఒండోకరి పండగలను గౌరవించుకుంటూ అందరూ కలిసి మెలిసి పండుగ ఆనందాలను పంచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ, హిందూ, ముస్లిం, సిక్కు, క్రిష్టియన్ అందరూ కలిసి అజ్ఞాన అంధకారాన్ని దూరం చేసి మంచి మానవతా విలువలు పెంపొందించే దేవాలయం పాఠశాల అని అందులో చిన్నప్పటి నుంచే చిన్నారులకు ఒకరి పండుగలను మరోకరు గౌరవించుకుంటూ జీవించే శిక్షణ ఇవ్వాలి అని అన్నారు. సకల చెడులను దహించి మంచి మానవతా విలువల శిక్షణ పొంది రాబోయే పరాభవ నామ ఉగాది నూతన సంవత్సర లో సుఖసంతోషాలతో ప్రేమానురాగాలతో భారాతీయులందరూ కలిసి మెలిసి జీవించేలా ఆ పై వాడు కరుణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాలలో రంజాన్, ఉగాది విశిష్టతను తెలియజేస్తూ విద్యార్థులు చేసిన నృత్య గానాలు, ప్రసంగాలు అలరించాయి. ఉపాధ్యాయులు విద్యార్థులు ఒండోకరికి పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శిరీషా, నుసరత్, లక్ష్మీ ప్రసన్న, విజయలక్ష్మీ, సల్మా, జేఫీషా, సరస్వతీ, సల్మా జబీన్, నాజియా తదితరులు పాల్గొన్నారు.










# అమృత్ మిత్ర మహోత్సవంలో పాల్గొన్న అనితకు మేయర్ అభినందనలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
దేశ రాజధాని న్యూ ఢిల్లీ లో ఇటీవల నిర్వహించిన అమృత్ మిత్ర మహోత్సవ్ లో రామగుండం నగర పాలక సంస్థ నుండి ప్రాతినిధ్యం వహించిన బూర్గుల అనిత ను రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి , అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), కమిషనర్ జె. అరుణ శ్రీ అభినందించారు. యాభయ్ తొమ్మిదవ డివిజన్ మార్గదర్శి స్లమ్ సమాఖ్య లో భాగమైన శ్రీ సరస్వతి మహిళా పొదుపు సంఘం సభ్యురాలు బూర్గుల అనిత అమృత్ మిత్ర గా ఎంపికై గత కొంత కాలంగా దుర్గానగర్ అమృత్ పార్క్ లో పనిచేస్తున్నారు. ఈ నెల 13 న న్యూ ఢిల్లీ భారత మండపంలో నిర్వహించిన అమృత్ మిత్ర మహోత్సవ్ లో పాల్గొనడానికి తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్ ల నుండి ఐదుగురిని నామినేట్ చేయగా అందులో రామగుండం నగర పాలక సంస్థ నుండి అనిత కు అవకాశం లభించింది. న్యూ ఢిల్లీ వెళ్ళి వచ్చిన అనిత మర్యాద పూర్వకంగా బుధవారం మేయర్ , కమిషనర్ లను కలిశారు. ఈ సంధర్భంగా ఇతర స్వశక్తి మహిళలకు అనిత ఆదర్శంగా నిలిచిందని మేయర్ , కమిషనర్ లు ప్రశంసించారు . మహిళలు ఊరికే ఇంట్లో కూర్చోకుండా తమ నైపుణ్యాలను , ప్రతిభ ను మెరుగు పర్చుకుంటూ ఉపాధి పొంది ఆర్థికంగా బలోపేతం కావాలని అన్నారు. ఆశక్తి ఉన్న మహిళలకు అమృత్ మిత్రలు గా ఎంపిక చేసి ఉపాధి కల్పించి ప్రోత్సాహిస్తున్నామని అన్నారు.



## సిసి రోడ్ పనులను ప్రారంభించిన సర్పంచ్ పిట్టల రవికుమార్ ముదిరాజ్



ఓదెల/పెద్దపల్లి మార్చి 18
(సిసి రోడ్ పనులను ప్రారంభించిన సర్పంచ్ పిట్టల రవికుమార్ ముదిరాజ్
ఓదెల/పెద్దపల్లి మార్చి 18(అక్షరం న్యూస్)
ఓదెల మండలం లోని పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామంలో అంతర్గత సిసి రోడ్డు ప్రారంభించిన సర్పంచ్ పిట్టల రవికుమార్ ఈ సందర్భంగా సర్పంచి రవికుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి వీధి సీసీ రోడ్డు నిర్మాణం చేయడమే తమ లక్ష్యం అని ఈరోజు ఎంజిఎన్ఆర్ఐ ఈజీఎస్ పథకం ద్వారా వచ్చిన ఐదు లక్షల నిధులతో సిసి రోడ్డు ప్రారంబించుకోవడం చాలా సంతోషకరమని అదే విధంగా గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చేందుకు తమ వంతు కృషి చేస్తానని సర్పంచ్ పేర్కొన్నారు కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీకాంత్ ముదిరాజ్ కార్యదర్శి అమూల్య రాజకుమార్ ముదిరాజ్ అహల్య శారద శ్రీనివాస్ నవీన్ కొమురయ్య సమ్మయ్య కిష్ట స్వామి స్వామి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## పదవ తరగతి పరీక్ష ప్రశాంతం

- ... జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద
- పదవ తరగతి సెకండ్ లాంగ్వేజ్ పరీక్షకు (99.9%) మంది విద్యార్థులు హాజరు



పెద్దపల్లి ప్రతినిధి, మార్చి-18 అక్షరం న్యూస్;
జిల్లాలో పదవ తరగతి రెండ రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పదో తరగతి సెకండ్ లాంగ్వేజ్ పరీక్షలు జరిగాయని, ఈ పరీక్షకు (7489) మంది హాజరు కావాల్సి ఉండగా, (7480) మంది హాజరు కాగా,(9) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, 99.9 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని ఇట్టి పరీక్షకు సంబంధించి ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని జిల్లా విద్యాశాఖాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి

- ... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- 3 నెలలో స్విమ్మింగ్ పూల్, 2 నెలలో బ్యాడ్మింటన్ కోర్టు పూర్తి
- పెద్దపల్లి పట్టణంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 18 అక్షరం న్యూస్;
అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు. బుధవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి పెద్దపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో (బాయ్స్) జరుగుతున్న 10వ తరగతి పరీక్షా కేంద్రాన్ని, ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో నిర్మిస్తున్న ఈత కొలను (స్విమ్మింగ్ పూల్) పనులను, వ్యవసాయ మార్కెట్ లో నిర్మిస్తున్న ఇండోర్ బ్యాడ్మింటన్ కోర్ట్ కాంప్లెక్స్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షమాట్లాడుతూ, 10వ తరగతి పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు ఏర్పాటు చేశామని, పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఐ.టి.ఐ లో నూతనంగా నిర్మిస్తున్న స్విమ్మింగ్ పూల్ పనులను త్వరగా పూర్తి చేసి 3 నెలలో అందుబాటులో తీసుకుని రావాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్లో నిర్మిస్తున్న ఇండోర్ బ్యాడ్మింటన్ కోర్టు కాంప్లెక్స్ పనులను రెండు నెలల్లో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో ఏఈ నరేష్ , సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## కంప్యూటర్ శిక్షణ కోర్సులకు నమోదు ప్రారంభం

రామగుండం: యువతీ యువకుల ఉపాధి అవకాశాలను మెరుగుపరచేందుక ఎన్టిపిసి సి ఎస్ ఆర్ సి డి ఆధ్వర్యంలో కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాలు ప్రారంభిస్తున్నామని అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా డీజీసీఏ, తాళి ఉ జీఎస్టీ కోర్సులను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.కంప్యూటర్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని ఉద్యోగ అవకాశాలను పెంపొందించుకోవాలనుకునే అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిక్షణ ద్వారా ప్రాక్టికల్ పరిజ్ఞానం అందించడంతో పాటు, భవిష్యత్తులో మంచి ఉపాధి అవకాశాలకు దోహదపడుతుందని తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు తమ పేరును నమోదు చేసుకునేందుకు ఈ నెల 30వ తేదీ (30.03.2026) లోగా సంప్రదించాలని కోరారు.సంప్రదించవలసిన నంబర్లు:చిలుముల శంకర్ -- 9794180335గోపు కార్తిక్ -- 8106044670ఈ శిక్షణ కార్యక్రమాన్ని యువత పెద్ద ఎత్తున వినియోగించుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

## పోలీస్ అక్రమ అరెస్టులతో పోరాటాలు ఆగవు, ప్రజాపాలన అంటే ! ప్రజా పోరాటాలను అణిచివేయడమేనా!!

- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్



కరీంనగర్/హుజురాబాద్/మార్చి 18/అక్షరం న్యూస్:

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జరిగిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని పోలీసు నిర్బంధాలతో అక్రమ అరెస్టులు చేసి, ఇందిరాపార్క్ వద్ద రాష్ట్ర నాయకులు అందరిని అరెస్టు చేసి, ధర్నా ను విచ్చిన్నాం చేసిన ప్రభుత్వ విధానాన్ని, నిరసిస్తూ, బుధవారం రోజున హుజురాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని, జీవో నెంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, ప్రభుత్వమే నేరుగా గ్రీన్ ఛానల్ ద్వారా పంచాయతీ కార్మికులకు జీతాలు చెల్లించాలని, గత రెండు రోజుల నుండి జరిగే రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో పంచాయతీ కార్మికులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి గ్రామపంచాయ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని లేనట్లయితే దశల వారిగా ఆందోళన పోరాటాలు చేపడతామని తెలిపారుఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కదిరే రమేష్, జిపి యూనియన్ మండల అధ్యక్షులు ఆకునూరు సుధాకర్, బిక్షపతి, చొప్పదండి బిక్షపతి, వంశీ, నవీన్, ముద్దమల్ల రవి మాడుగుల ఉమా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర స్థాయి నమూనా ఐక్యరాజ్యసమితి (ఎం యు ఎన్) పోటీలకు ఇల్లందకుంట విద్యార్థిని ఎంపిక




కరీంనగర్/ఇల్లందకుంట/మార్చి 18/అక్షరం న్యూస్:

మంగళవారం రోజున నమూనా ఐక్యరాజ్యసమితి చర్చ వేదిక ( మోడల్ యునైటెడ్ నేషన్) పోటీలను జిల్లాలోని 16 పీఎం శ్రీ పాఠశాలల నుండి ఇద్దరు విద్యార్థులు చొప్పున మొత్తం 32 మంది విద్యార్థులు జిల్లా స్థాయి కరీంనగర్లో పోటీలలో పాల్గొనగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంటలో తొమ్మిదవ తరగతి చదువుతున్న మంకు రచన అత్యున్నత ప్రతిభ కనబరిచి లితెలంగాణ రాష్ట్ర స్థాయి నమూనా ఐక్యరాజ్యసమితి చర్చావేదికలి (మోడల్ యునైటెడ్ నేషన్) పోటీలకు ఎంపిక అయింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంటలో చదువుతున్న మంకు రచన జిల్లా స్థాయిలో ఎంపిక కాబడి రాష్ట్రస్థాయిలో నిర్వహించబోయే నమూనా ఐక్యరాజ్యసమితి చర్చ వేదిక పోటీలకు ఎంపిక కావడం పట్ల మండల విద్యాధికారి, కే రాము నాయక్ ఇల్లందకుంట, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంట ప్రధానోపాధ్యాయులు తస్మిన్ నజ్మీన్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ షహనాజ్ లు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తస్మిన్ నస్మిన్, ఉపాధ్యాయులు కె. జయప్రకాష్, సిహెచ్. వేణు, కే. సత్యం, యం. సమ్మిరెడ్డి, జి. అన్నపూర్ణ, ఏ. సురేష్, సిహెచ్. రామకృష్ణ, కే. శంకర్, జె. రాధిక రాణి, లావణ్య, ఎం. ఐలయ్య, డి. ఉమాదేవి, యు. లక్ష్మణాచారి, డి. పరమేశ్వర్, వనిత, దేవేందర్, ఎం. స్రవంతిలు అభినందించారు.

# జనగణన కార్యక్రమాన్ని ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలి

- .. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- భవిష్యత్తు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రణాళికకు గణాంకాలు కీలకం
- జనగణన 2027 హౌస్ లిస్టింగ్ పై సంబంధిత అధికారులకు నిర్వహించిన శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్




పెద్దపల్లి ప్రతినిధి, మార్చి-18 అక్షరం న్యూస్;

జనగణన కార్యక్రమాన్ని ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు.బుధవారం జనగణన 2027 కార్యక్రమం నిర్వహణలో భాగంగా తొలిదశలో నిర్వహించనున్న హౌస్ లిస్టింగ్ , హౌసింగ్ సెన్సెస్ సంబంధించి సంబంధిత అధికారులకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీలి తో కలిసి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి జనగణన తొలి దశ లో నిర్వహించాల్సిన హౌస్ లిస్టింగ్ కార్యక్రమం పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో చెప్పిన అంశాలు ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గతంలో పలు మార్లు సామాజిక, ఆర్థిక సర్వే నిర్వహించామని, ఇందులో సమాచారం అందించడం ఐచ్ఛికమని, కానీ జనగణన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. జనగణన కార్యక్రమంలో సమాచారం ఇవ్వడానికి నిరాకరించినా, తప్పుడు సమాచారం అందించిన చట్టం ప్రకారం కేసు నమోదు చేసే అవకాశం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్యుమరేటర్లకు జనగణన సంబంధించి అన్ని అంశాలలో పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. జనగణన సంబంధించి అధికారులకు ఇచ్చిన మేటీరియల్ ఒకటి రెండు సార్లు చదవాలని అన్నారు.జనగణన సంబంధించి సాఫ్ట్ వేర్ పని తీరు గమనించాలని, ప్రతి ఒక్క అంశాన్ని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని కింది స్థాయి సిబ్బందికి వదిలి పెట్టవద్దని అన్నారు. జనగణన కార్యక్రమం దేశ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రజల నివాస గృహాల వివరాలు, మౌలిక సదుపాయాల స్థితి, కుటుంబాల వివరాలు తదితర అంశాలను ఈ దశలో నమోదు చేయడం జరుగుతుందని వివరించారు. శిక్షణలో భాగంగా డేటా సేకరణ విధానం, డిజిటల్ పరికరాల వినియోగం, ఫీల్డ్ స్థాయిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. మే 11 నుంచి జనగణన కార్యక్రమం ప్రారంభమై అవకాశం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లాలో జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికకు అవసరమైన ఖచ్చితమైన గణాంకాలు సిద్ధమవుతాయని పేర్కొన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మండల/ మున్సిపల్/ మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### జ్యోతినగర్ జెడ్పీహెచ్ఎస్‌లో విజయవంతంగా

# ముగిసిన గ్రామీణ క్రీడా కార్యక్రమం 2025--26

జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పరిధిలో నిర్వహించిన గ్రామీణ క్రీడా కార్యక్రమం 2025--26 విజయవంతంగా ముగిసింది. జ్యోతినగర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది.రామగుండం, అంతర్గాం, పాలకుర్తి, కమాన్‌పూర్ మండలాల పరిధిలోని 21 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బాలురు, బాలికలు ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొని ప్రతిభ కనబర్చారు.ఈ సందర్భంగా ఖో-ఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. మొత్తం 1,000 మంది విద్యార్థులు ఈ క్రీడల్లో పాల్గొన్నారు.







జట్లు పరస్పరం పోటీపడి తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాయి.కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్లు సమర్థవంతంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల నుంచి మంచి స్పందన లభించింది.గ్రామీణ విద్యార్థుల్లో క్రీడా ఆసక్తిని పెంపొందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, శారీరక దృఢత్వం పెంపొందించడంలో ఇది కీలక పాత్ర పోషించింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హెచ్ఓపీ చందన్ కుమార్ సమంత, హెచ్ ర్ అధికారి విజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.

### ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలో

# చిన్నపాటి వర్షంతో బురద మయమైన రోడ్లు

జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్


రామగుండం కార్పొరేషన్ 33వ డివిజన్ అన్నపూర్ణ కాలనీ రావు స్కూల్ నుండి అంబేద్కర్ భవన్ లైన్ వరకు చాలా ఏండ్లుగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ గాని రోడ్లు గాని లేని కారణంగా కాలనీవాసులు అనేక ఇబ్బందులకు గురయ్యారు. గౌరవ మక్కాన్సింగ్ గారు ఎమ్మెల్యే ఎన్నిక కాగానే అభివృద్ధి పనులలో భాగంగా ప్రజలు కోరిక మేరకు అండర్ గ్రౌండ్ పైప్ లైన్ నిర్మాణ పనులు గత నాలుగైదు నెలల క్రితం పూర్తి చేసినారు. రోడ్ల నిర్మాణం పనులు ప్రారంభించి పూర్తి చేయవలసి ఉంది నిన్న రాత్రి కురిసిన కొద్దీ పాటి వర్షం తో రోడ్లన్నీ బురద మయం అయ్యాయి. కాలనీ వాసులు నడవలేని పరిస్థితి ఉంది. స్కూల్ పిల్లలు, ద్విచక్ర వాహన దారులు రోడ్డున వెళ్ళడానికి అవస్థలు పాఫుతున్నారు. కావున కాలనీ వాసుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రోడ్లు వెంటనే నిర్మిచాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమం లో సిపిఎం ఎన్టిపిసి రామగుండం ఏరియా కార్యదర్శి ఎం రామాచారి ఏరియా కమిటీ మెంబెర్ గీట్ల లక్ష్మా రెడ్డికాలనీ వాసులు లంబు జగన్ రెడ్డి, బక్కిరెడ్డి, రవీందర్ రావ్,కాంతాలా మధుసూదన్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, మేకల పోచమ్, సత్యనారాయణ, రవీందర్ పాల్గొన్నారు.





# కమిషన్లకు కక్కుర్తి పడి చెక్ డ్యాంలా నిర్మాణం

- ఇసుక దోచుకుపోయేందుకే చెక్ డాంల నిర్మాణం
- సన్న బియ్యం అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే
- 155 కోట్ల రూపాయలు సన్నబడ్లకు బోనస్ అందించిన ఘనత మాదే
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



పెద్దపల్లి ప్రతినిధి మార్చి 18 అక్షరం న్యూస్;

తెలంగాణ రాష్ట్రంలో మాట ఇచ్చి మనమతిప్పని ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.

బుధవారం అసెంబ్లీ సమావేశాలలో మాట్లాడుతూ

గతంలో అధికారంలో ఉన్న బి.ఆర్.ఎస్ ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రి చంద్ర శేఖర్ రావు ఎన్నికలకు ముందు వచ్చి 100 లేదా 200 రూపాయల బోనాసిస్తామని ప్రజలకు కలబొల్లి మాటలు చెప్పి నా వ్యక్తి కెసిఆర్ అని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గం, హుజురాబాద్, ధరంపురి, నియోజకవర్గాలలో ఏ నియోజకవర్గానికి వచ్చిన రైతులకు బోనస్ ఇచ్చింది చూపిస్తామని పేర్కొన్నారు. గతంలో అధికారంలో ఉన్న సమయంలో 2004- 9 మధ్యకాలంలో రైస్ మిల్లర్లలో ఓపెన్ మార్కెట్ ఏర్పాటు చేసి రైస్ మిల్లర్లను పక్కదారి పట్టించి రేషన్ బియ్యాన్ని రీసైకిలింగ్ చేసింది గత ప్రభుత్వంలోనే అన్నారు. 155 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేసిన ఘనత కాంగ్రెస్ దేని అన్నారు. చెక్ డ్యాముల డిజైన్ సరిగా లేక కమిషన్ల కోసం కక్కుర్తి పడి నాసిరకం పనులతో 2014 నుండి 23 వరకు నిర్మించిన చెక్ డ్యాములు ఎండాకాలంలో నిర్మాణం చేపడితే వర్షాకాలంలో కూడిపోయాయని అన్నారు. కేవలం ఇసుకను ఎత్తుకుపోయేందుకే చెక్ డ్యాముల నిర్మాణం చేపట్టారని పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా మానేరులు నదులపై ఎక్కడ నిర్మాణం చేపట్టిన నాసిరకం పనులేనని పేర్కొన్నారు. వేల కోట్ల రూపాయలను గత ప్రభుత్వం నీళ్ల పాలు చేసిందని అన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లు అంటూ పెద్ద పెద్ద మాటలు చెప్పి ఒక్కరికి ఇచ్చిన దాఖలాలు లేవని ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హ్యాంలో ఒకరికి 5 లక్షల రూపాయల చొప్పున ఇస్తూ ప్రతి నిరుపేదకు డబుల్ బెడ్ రూమ్ ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వాన్ని దేని అన్నారు. శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో ఈ రాష్ట్రంలో దాదాపు నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పు 4 లక్షల 50 వేల ఇండ్లు 22,500 కోట్ల రూపాయలతో119 నియోజకవర్గాలలో పార్టీలకు అతీతంగా3500 ఇల్లు ఈ దేశంలోనే ఇచ్చిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. రేషన్ కార్డులు, సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మాది అన్నారు. బై ఎలక్షన్ లతోపాటు సర్పంచ్ ఎలక్షన్ మున్సిపల్ ఎలక్షన్లలో ఘోరపరాజయం పొందాలని గుర్తు చేశారు. మహిళలకు జీరో వడ్డీ 2025 వరకు జమ చేసామన్నారు. గ్రూపు మహిళలకు 11 రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని సైతం తొలగించిన ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. వందల కుటుంబాలు రోడ్లమీదకి వచ్చాయని అన్నారు. తిరిగి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి సీతక్క సహకారంతో మహిళలకు ఇన్సూరెన్సు కల్పించామని ఈ రాష్ట్రంలో180 కోట్ల రూపాయలు శ్రీనిధి లింకేజీ రెండు లక్షల రూపాయల వరకు మరణం పొందితే ఇన్సూరెన్స్ వచ్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. యాక్సిడెంట్ ఎత్తుకు ఆ కుటుంబానికి 10 లక్షల రూపాయలు వచ్చేలా ప్రభుత్వం కృషి చేసిందన్నారు. దేశంలో ఈ రాష్ట్రంలో డ్వాక్రా మహిళలకు ఇన్ని సౌకర్యాలు కల్పించిన ప్రభుత్వాలు ఏవి లేవని తెలిపారు. ఇందిరా మహిళా క్రాంతి మహిళ శక్తి దాదాపు 1000 బస్సులు డ్వాక్రా సంఘాలను భాగస్వామ్యం చేసి వారికి రుణాలు అందించి చేయూతనందించమన్నారు. మహిళలను కోటి శాలను చేయాలనే ఆలోచనతోనే ఇన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు.

## అకాల వర్షాలకు నేలరాలిన మొక్కజొన్న

- పంటల నష్టం పై ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోతాం
- మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్



కాల్వ శ్రీరాంపూర్/ మార్చి 18/ అక్షరం న్యూస్:

అకాల వర్షంతో అతలాకుతం చేసింది అకస్మాత్తుగా ఈదురు గాలులు ఉరుములు మెరుపులతో కురిసిన వర్షానికి చేతికొచ్చే పంట నేలమట్టమై నట్టేట ముంచిందని రైతులు వాపోతున్నారు బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో తెల్లవారుజామున పడిన అకాల వర్షానికి మొక్కజొన్న పంటలు నేలరాలిపోయాయని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా మండలంలోని వెన్నంపల్లి, తదితర గ్రామాలలో పడిపోయిన మొక్కజొన్న పంటలను మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అకాల వర్షానికి ఆయా గ్రామాల్లో పడిపోయిన మక్కా జొన్న చేనులను సంబంధిత ఏఈవోలతో కలిసి పరిశీలించారు మండలంలో సుమారు 530 ప్రాథమిక నివాంకనం పంపడం జరిగిందన్నారు నేలరాలినట్టు సంబంధిత వ్యవసాయ అధికారుల ద్వారా నివేదిక తయారు చేసి అట్టి నివేదిక ప్రభుత్వమునకు వ్యవసాయ అధికారులు అందజేయనున్నారు అన్నారు. ఎమ్మెల్యే సహకారంతో మొక్కజొన్న పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కలవేన రమ రమేష్, వార్డు సభ్యులు ఉడుత మౌనిక దేవేందర్ కాసారపు శ్రీలత శ్రీనివాస్ బండి కవిత తిరుపతి ఏఎంసి డైరెక్టర్ కలవేని రాజయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాల పడారి గోడ నిర్మాణానికి అడ్డుపడుతున్న ప్రభుత్వ అధికారుల తీరుకు నిరసనగా రాస్తారోకో



ఓదెల /పెద్దపల్లి మార్చి 18(అక్షరం న్యూస్ )

ప్రభుత్వ పాఠశాల ప్రహరి గోడ నిర్మాణానికి ప్రభుత్వ అధికారులు అడ్డుపడుతున్నందుకు నిరసనగా గోపరపల్లె సర్పంచ్ రవి యాదవ్ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు స్థానిక వివరాలకు వెళ్తే ఓదెల మండలంలోని గోపరపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలకు గత కొన్ని రోజుల క్రితం ప్రభుత్వ పాఠశాలకు కలెక్టర్ నిధులను తో పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం జరుగుతున్న క్రమంలో అధికారులు లీగల్ నోటీసు పేరుతో ఆపేందుకు ఒత్తిడి తీసుకు వస్తున్నారని ఆరోపించారు

## జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు



జనగామ జిల్లా/రఘునాదపల్లి,/( అక్షరం న్యూస్) మార్చి 18:

ముస్లింలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అంకిత భావంతో కృషి చేస్తుందని, మత సామరస్యానికి రంజాన్ ప్రతీకగా నిలుస్తుందని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు అన్నారు. మండల కేంద్రంలోని ఏఎస్ఆర్ గార్డెన్ లో మండల ముస్లిం సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో బ దవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి తహసీల్దార్ బైరెడ్డి రాజేష్ రెడ్డి అధ్యక్షత



వహించగా, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ముస్లింలు ఆర్థికంగా,రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతుందని, ముస్లిం కుటుంబాలలో రంజాన్ పండుగ సుఖ సంతోషాలను తీసుక రావాలని అన్నారు. హిందూ, ముస్లిం సోదరుల మధ్య మరింత స్నేహ భావం పెంపొందించడానికి ఇఫ్తార్ విందులు దోహదపడతాయని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, సర్పంచ్ బొల్లం ఉమారాణి, మదీనా మజీద్ చైర్మన్ మహ్మద్ యూసఫ్, మత గురువు నూరి రిజ్వాన్ ఆహ్మశ్ ఎండి. బాషుమియా. ఎస్.కె.బషీరుద్దీన్, ఇబ్రహీం పాష, మహ్మద్ రఫీ, ఎండి.దస్తగిరి, జహంగీర్, అబ్బాస్ మియా, సర్వర్ మియా, షబ్బీర్, ఆక్రం, హజ్మత్, సమీర్, మాసాన్పల్లి లింగాజీ, మేకల నరేందర్, కోళ్ల రవి, గాదె మహేందర్ రెడ్డి, పర్మ సిద్దేశ్, కొలిపాక మల్లేష్, పెర్నే రవి. తోటకూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఇంటి పన్ను నల్ల పన్ను ట్రేడ్ లైసెన్స్ ఫీజులు బకాయి ఉన్నవారి ఆస్తులు జప్తు

జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఇంటి పన్నులు, నల్లా బిల్లులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు బకాయిలు ఉన్న వారి ఆస్తులను చట్ట ప్రకారం జప్తు చేయడం జరుగుతుందని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ జె.అరుణశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. పన్నుల వసూళ్లకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు ఈ స్పెషల్ డ్రైవ్ లో పాల్గొంటున్నారని తెలిపారు. పన్ను బకాయిలు ఉన్న వారికి మున్సిపల్ సేవలు నిలిపివేయడం ఆరంభించామని తెలిపారు. బకాయదారులు వెంటనే పన్నులు చెల్లించి సహకరించాలని కోరారు.

## పేద ముస్లిం కుటుంబాలకు సేవా కార్యక్రమం



జ్యోతి నగర్ ఎన్టిపిసి, మార్చి 18: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పాలకుర్తి మండలం కన్నాల గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి బూర్ల నారాయణ తన భార్య జయలక్ష్మి 72వ జన్మదినం సందర్భంగా ఆదర్శప్రాయమైన సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పేదలకు సుమారు 90 కిలోల బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేశారు.గ్రామంలోని మొదటి వార్డు సభ్యురాలు బుజ్జక్క అలియాస్ కాసర్ల రాజేశ్వరి ప్రోత్సాహంతో, పెళ్లిరోజులు, జన్మదినాలు వంటి ప్రత్యేక సందర్భాలలో సేవా కార్యక్రమాలు నిర్వహించే సంప్రదాయం కొనసాగుతున్న నేపథ్యంలో, బూర్ల నారాయణ తన వంతు సహాయంగా ముందుకు వచ్చారు. ముఖ్యంగా గ్రామంలోని పేద ముస్లిం కుటుంబాలకు ఒక్కొక్కరికి 5 కిలోల చొప్పున బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సామాజిక స్వచ్ఛంద సేవకుడు డాక్టర్ దేవీ లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ, బూర్ల నారాయణ గత కొన్ని దశాబ్దాలుగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. "ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న" అనే మదర్ తెరిసా సందేశాన్ని ఆయన తన కార్యాచరణతో నిజం చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా బూర్ల నారాయణ, జయలక్ష్మి, బూర్ల లక్ష్మణ్ కలిసి కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి, శాలువాతో సత్కరించారు. గ్రామస్థులు మరియు కుటుంబ సభ్యులు జయలక్ష్మికి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు

## అంతర్గాం మండలంలో నూకాంబిక పోచమ్మ అమ్మవారి ఆలయానికి దాతల సేవలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

అంతర్గాం మండలంలోని శ్రీ శ్రీ నూకాంబిక పోచమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం చేపట్టిన అభివృద్ధి పనులు విజయవంతంగా పూర్తయ్యాయి. ఆలయ ప్రాంగణంలో ఫ్లోరింగ్ మరియు భోజనశాల ప్రహరీ గోడ ఫ్లోరింగ్ పనులను సుమారు రూ.2 లక్షల వ్యయంతో పూర్తిచేయించి దాతలు సేవాభావాన్ని చాటుకున్నారు.ఈ పనులను ఎన్టీపీసీకి చెందిన ఎస్ ఆర్ ఎం కన్స్ట్రక్షన్స్ అధినేత మాచిడి మహేందర్ గౌడ్ మంథని మునిసిపాలిటీ 3వ వార్డు కౌన్సిలర్ మాచీడి రాజు గౌడ్ తమ సొంత నిధులతో చేపట్టి పూర్తి చేయించడం విశేషం.ఈ సందర్భంగా గ్రామస్థులు, భక్తులు దాతల సేవలను అభినందిస్తూ, ఆలయ అభివృద్ధికి వారు అందించిన సహకారం ప్రశంసనీయమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు.అలాగే ఆలయానికి వచ్చే భక్తులకు ఈ ఫ్లోరింగ్ పనులు ఎంతో ఉపయుక్తంగా మారనున్నాయని తెలిపారు

## మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

- **ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు**

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చ్ 18/అక్షరంన్యూస్:



పవిత్ర రంజాన్ మాసంలో ఉ పవాసదీక్షలోఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటుచేసేఇఫ్తార్ విందుఆత్మీయతమత సమరస్యానికి ప్రతీక అని ఎల్లారెడ్డి ఎమ్మె ల్యే మదన్ మోహన్ రావు అన్నారు బుధ వారం ఎల్లారెడ్డి పట్టణంలోని ఉస్మానియా మస్జిద్‌లో నిర్వహించిన ఇఫ్తార్ వి ం ద ు ల ో ముస్లింసోదరులతోకలిసి ఆయన పాల్గొన్నా రుఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పట్టణ కేంద్రానికి చెందినముస్లిం సోదరులు హాజరై ఎంతోభక్తిశ్రద్ధలతోప్రార్థనలు నిర్వహించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ ముస్లింసోదరులతోకలిసిఇఫ్తార్‌లో పాల్గొ ని ముస్లిం సోదరులకు రంజాన్ మాసం శు భాకాంక్షలుతెలిపారుసమాజంలో సౌభ్రాతృ త్వం ఐక్యతపరస్పర గౌరవం పెంపొందాల ని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మున్సిపల్ చై ర్మన్ పద్మశ్రీకాంత్ మునిసిపల్ కౌన్సిలర్లు ఎ ల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాస్ పట్టణానికి చెందిన ముస్లింమైనారిటీనాయకులుసీనియర్ కాం గ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొ న్నారు

## పిడుగుపాటుతో కొబ్బరి చెట్టు దగ్ధం తప్పిన ప్రమాదం



శంకరపట్నం/కరీంనగర్/మార్చి 18/అక్షరం న్యూస్ :-

శంకరపట్నం మండలంలో బుధవారం తెల్లవారుజాము నుండి ఉరుములు,మెరుపులతో కూడిన వర్షం భారీగా కురిసింది. కొబ్బరి చెట్టు పై పిడుగు పడిన సంఘటన రాజాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది.రాజాపూర్ గ్రామంలో తెల్లవారుజామున సమయంలో పెద్ద ఎత్తున వెలుబడిన శబ్దంతో స్థానికులు ఉలిక్కిపడ్డారు.ఈ పిడుగుపాటుతో కొబ్బరి చెట్టు పై భాగం పూర్తిగా ఆహుతైనట్లు గ్రామ ప్రజలు తెలిపారు.ఆ సమయంలో చుట్టుపక్కల ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పిందని గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

## నిడిగొండలో మహిళా సంఘం భవనానికి భూమి పూజ



జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ )మార్చి 18: మండలంలోని నిడిగొండలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించే మహిళా సంఘం భవనానికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి బ ధవారం భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. అలాగే రూ.20 లక్షల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్లకు పూజ కార్య క్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ బొమ్మ వీరస్వామి, మాసాన్పల్లి లింగాజీ, కోళ్ల రవి, రాపోలు రామ్మూర్తి, గాదె మహేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ గంగిడి లక్ష్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శి మధు, కొలిపాక రాజు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బీమా నగదు అందజేత



శంకరపట్నం/కరీంనగర్/మార్చి 18/అక్షరం న్యూస్ :-

శంకరపట్నం మండలం ఆముదాలపల్లి అయ్యప్ప పురుషుల పొదుపు సంఘం సభ్యుడు బత్తుల నరసయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.పొదుపు సంఘం అధ్యక్షుడు సదయ్య ఆధ్వర్యంలో బుధవారం అతడి కుటుంబ సభ్యులకు బీమా నగదు రూ.1.30 లక్షలను అందించారు.

# ప్రాధాన్యతా రంగాలకు రుణాల మంజూరును పెంచాలి

- **జిల్లా కలెక్టర్ అంకిత్.**

భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం/ మార్చ్ 18/ అక్షరం న్యూస్ -:

జిల్లాలో ప్రాధాన్యతా రంగాలకు రుణాల మంజూరును పెంచేందుకు బ్యాంకులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు.డిసెంబర్--2025 త్రైమాసికానికి సంబంధించిన జిల్లా సంప్రదింపుల కమిటీ (డీసీసీ), జిల్లా స్థాయి సమీక్ష కమిటీ (డీఎల్ఆర్‌సీ) సమావేశం బుధవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించబడింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షత వహించగా, లీడ్ బ్యాంక్ మేనేజర్, నాబార్డ్ ప్రతినిధులు, వివిధ వాణిజ్య బ్యాంకులు, గ్రామీణ బ్యాంకుల అధికారులు,

ల క్ష్యా ని కి గా న ు



18.44 కో ట్ల (5 8 . 7 1 %),




సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.సమావేశంలో ప్రాధాన్యతా రంగ రుణాల లక్ష్యాలు మరియు సాధనపై సమగ్ర సమీక్ష నిర్వహించబడింది. 31-12-2025 నాటికి జిల్లాలో మొత్తం ప్రాధాన్యతా రంగంలో 4945.28 కోట్ల లక్ష్యానికి గాను 4010.50 కోట్లు మంజూరు చేయబడగా, 81.10 శాతం సాధన నమోదైనట్లు సమావేశంలో వెల్లడించారు.వ్యవసాయ రంగంలో 3899.28 కోట్ల లక్ష్యానికి గాను 3339.70 కోట్లు మంజూరు చేసి 85.65 శాతం సాధన నమోదైంది. ఇందులో పంట రుణాలు 2291.82 కోట్ల లక్ష్యానికి గాను 1415.69 కోట్లు (61.77%), అగ్రి టర్మ్ లోన్స్ 1416.09 కోట్ల లక్ష్యానికి గాను 1280.21 కోట్లు (90.40%), అగ్రి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ 31.41 కోట్ల అనుబంధ కార్యకలాపాలు 159.97 కోట్ల లక్ష్యానికి గాను 625.35 కోట్లు (390.92%) మంజూరు చేయబడినట్లు వివరించారు.ఎంఎస్ఎంఈ రంగంలో ?847.80 కోట్ల లక్ష్యానికి గాను ?563.90 కోట్లు మంజూరు చేసి 66.51 శాతం సాధన నమోదైంది. విద్యా రుణాల్లో 13 కోట్ల లక్ష్యానికి గాను 9.70 కోట్లు (74.62%), గృహ రుణాల్లో 26.30 కోట్ల లక్ష్యానికి గాను 21.68 కోట్లు (82.43%) మంజూరు చేశారు. సామాజిక మౌలిక వసతుల రంగంలో 3.30 కోట్ల లక్ష్యానికి గాను 0.33 కోట్లు మాత్రమే మంజూరు కావడంతో 10 శాతం సాధన నమోదైందని తెలిపారు.ఈ సందర్భంగా రైతు రుణాల పంపిణీ అంశంపై బ్యాంకుల వారీగా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.పంట రుణాల పంపిణీ తక్కువగా వున్న బ్యాంకు అధికారులను తక్కువగా ఉండటంపై కారణాలను ఆరా తీశారు. రైతులు తమ రుణాలను సకాలంలో రీన్యువల్ చేసుకునే అంశంపై విస్తృత అవగాహన కల్పించాలని, వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ బ్యాంకర్లు ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.పునరుత్పాదక ఇంధన రంగంలో 3.24 కోట్ల లక్ష్యానికి గాను 12.37 కోట్లు మంజూరు చేసి 381.79 శాతం సాధన నమోదవడం సానుకూలంగా ఉన్నదని తెలిపారు. ఇతర విభాగాల్లో 152.35 కోట్ల లక్ష్యానికి గాను 62.82 కోట్లు (41.23%) మంజూరు చేయబడినట్లు వివరించారు.స్వయం సహాయక సంఘాలు -- బ్యాంక్ లింకేజీ, ఎన్పీఏల తగ్గింపు, ప్రభుత్వ ప్రాయోజిత పథకాల అమలు (పీఎం స్వనిధి, పీఎంఈజీపీ, పీఎం ముద్ర, పీఎం విశ్వకర్మ, పీఎంఎఫ్ఎంఈ, ఏఐఎఫ్) పై సమీక్ష నిర్వహించి, అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో రుణాలు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లాలో బ్యాంకింగ్ సేవలు ప్రతి గ్రామానికి విస్తరించేలా చర్యలు తీసుకోవాలని, అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి లక్ష్య సాధనలో ముందుండాలని జిల్లా కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు. అనంతరం నాబార్డ్ వారు రూపొందించిన పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి, పశుసంవర్ధక శాఖ అధికారి, మత్స్య శాఖ అధికారి ఇంతియాజ్ ఖాన్, రిజర్వ్ బ్యాంక్ అధికారులు నాబార్డ్ అధికారులు సంబంధిత శాఖల అధికారులు అన్ని బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలి

- **కలెక్టర్ అంకిత్.**

భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం/ మార్చ్ 18/ అక్షరం న్యూస్ - :



జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణ, అక్రమ రవాణా, సాగు, వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. బుధవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి నిర్వహించిన జిల్లా స్థాయి మాదకద్రవ్య నియంత్రణ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ చెక్‌పోస్టుల వద్ద నిశిత తనిఖీలు నిర్వహించేందుకు అవసరమైన ఆధునిక యంత్రాల ఏర్పాటుపై సమగ్ర నివేదికలు సమర్పించాలని సూచించారు.గ్రామాల్లో గుడుంబా తయారీ, వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే ప్రతి శాఖ తమ పరిధిలో చేపట్టిన చర్యలు, తనిఖీలు, నమోదు చేసిన కేసుల వివరాలతో కూడిన సమగ్ర నివేదికలను ప్రతి నెల సమర్పించాలని కలెక్టర్ సూచించారు.వ్యవసాయ శాఖ అధికారులు మారుమూల ప్రాంతాల్లో నిశితంగా పరిశీలనలు జరిపి గంజాయి సాగు ఎక్కడైనా గుర్తిస్తే వెంటనే పోలీస్ శాఖకు సమాచారం అందించాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో ప్రతి బుధవారం మాదకద్రవ్యాలపై అవగాహన తరగతులు నిర్వహించాలని సూచించారు. పాఠశాలల పరిధిలో 100 మీటర్ల లోపల పాన్ షాపులు, దుకాణాల్లో సిగరెట్లు లేదా మాదకద్రవ్యాల విక్రయాన్ని అరికట్టేందుకు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ రవాణా శాఖ తనిఖీలను ముమ్మరం చేయాలని, తనిఖీల వివరాలు మరియు నమోదు చేసిన కేసుల వివరాలను సమయానుకూలంగా అందించాలని కోరారు. వైద్య శాఖ పరిధిలో నిర్వహిస్తున్న డి-అడిక్షన్ కేంద్రాల్లో నమోదైన కేసుల వివరాలను తెలియజేయాలని సూచించారు. అంతర్రాష్ట్ర సరిహద్దు జిల్లా కావడంతో మాదకద్రవ్యాల రవాణా అధికంగా ఉండే అవకాశముందని, గత నెలలో సుమారు 6000 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కాలనీల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ నార్కోటిక్ డాగ్స్ సహాయంతో రాష్ట్రంలోనే తొలిసారిగా కేసులు నమోదు చేసినట్లు వివరించారు.కళాశాలల్లో మాదకద్రవ్యాలకు అలవాటు పడుతున్న విద్యార్థులను గుర్తించి వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని, అధికంగా బానిసలైన వారిని డి-అడిక్షన్ కేంద్రాలకు తరలిస్తున్నామని ఎస్పీ తెలిపారు.సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తుకారాం రాథోడ్, రవాణా శాఖ అధికారి వెంకటరమణ, డ్రగ్ ఇన్స్పెక్టర్ అశ్విని, పోలీస్, అటవీ మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.




## మోడల్ స్కూల్లో ముందస్తు ఉగాది సంబరాలు

కరీంనగర్/ చిగురుమామిడి/మార్చి 18(అక్షరం న్యూస్)

చిగురుమామిడిమండలంలో చిన్న ముల్కనూర్ మోడల్ స్కూల్లో ఉగాది వేడుకలను సంప్రదాయబద్ధంగా పాఠశాల ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్ పర్యవేక్షణలో బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు,ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఉగాది పండుగ ?షడ్రుచుల సమ్మేళనం - జీవిత పాఠం,?వేడుకల్లో భాగంగా సంప్రదాయబద్ధంగా ఉగాది పచ్చడిని తయారు చేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉగాది పచ్చడిలోని ఆరు రుచుల ప్రాముఖ్యతను వివరించారు.తీపి, పులుపు, చేదు, ఉప్పు, వగరు,కారం వంటి షడ్రుచులు జీవితంలోని సుఖదుఃఖాలను, కష్టసుఖాలను సమానంగా స్వీకరించాలనే గొప్ప సందేశాన్ని ఇస్తాయని వారు పేర్కొన్నారు.?ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్ మాట్లాడుతూ విద్యార్థులు మన



సంస్కృతిని గౌరవిస్తూనే,ఆధునిక విద్యలో రాణించాలని,నూతన సంవత్సరం సరికొత్త ఉత్సాహాన్ని ఇవ్వాలని ఆకాంక్షించారు.విద్యార్థులందరికీ ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు.

## తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీలు నియామకం



శంకరపట్నం /కరీంనగర్ /మార్చి 18/ అక్షరం న్యూస్ :-

తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గజ్జెల కాంతం ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా మండల కమిటీలను నూతనంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా అధ్యక్షుడు క్యాదాసి ప్రభాకర్ తెలిపారు. ఈనెల 24వ తేదీన శంకరపట్నం మండలంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసిన నూతన కమిటీని ఎన్నుకోవడం జరుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు బొజ్జ రవి,మైసాని మధుకర్,ఉపాధ్యక్షుడు తప్పట్లా అంజయ్య,అధికార ప్రతినిధి గడ్డం నాగరాజు, మండల పరిధిలోని అంబేద్కర్ వాదులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

## సన్మానం



కామారెడ్డిజిల్లా/ఎల్లారెడ్డి/మార్చి 18/అక్షరంన్యూస్:

నవోదయఎంట్రన్స్ టెస్ట్ ఫ లితాలలో కామారెడ్డి జిల్లాలోనే మొదటి ర్యాంకుసాధించినఎంపీపీఎస్ జానకంపల్లి( కుర్దు) పాఠశాలవిద్యార్థినిషిత్ చంద్రను బు ధవారం ఘనంగాసన్మానించారు తెలంగా ణ టీచర్స్ యూనియన్ కామారెడ్డి జిల్లా అ ధ్యక్షుడు మొహమ్మద్ ముజీబుద్దీన్ ఆధ్వ ర్యంలో ఎల్లారెడ్డి మండల విద్యా వనరుల కేంద్రంలో ఈకార్యక్రమాన్నిఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం వసంత నుమండలవిద్యాధికారిఎల్ రాజులు శాలు వాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్ర మంలో ఎస్సీ ఎస్టీసంఘంరాష్ట్ర అధ్యక్షుడు కొంగలవెంకటి మండల బాధ్యులు ఎన్ వెం కటయ్య భాస్కర్ పిఆర్టియు అధ్యక్షుడు ప ట్లోళ్ల శ్రీనివాస్ దాసిరామ్ తదితరులు ఎం ఆర్ సి సిబ్బంది పాల్గొన్నారు

## మోడల్ స్కూల్ లో ఏక్ భారత్ శ్రేష్ట భారత్ కార్యక్రమం




కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చి 18/అక్షరంన్యూస్:

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని మాడల్ స్కూల్ లో బుధవారంఏక్ భారత్ శ్రేష్ట భారత్ కార్యక్రమాన్నిఘనంగా నిర్వ హించారుకార్యక్రమంలోభాగంగాప్రిన్సిపల్ గాంధీ మాట్లాడుతూదేశంలోనిఅన్ని భా షలకు సమ ప్రాధాన్యత కల్పించడంలో భా గంగానే ఏక భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమం నిర్వహించడంజరిగిందనిఅన్నారుఒక ప్రాం త ప్రజలుమరో భాషనేర్చుకోవడంపట్ల ఆస క్తి కలిగి ఉండాలని అన్నారు అనంతరం వి ద్యార్థులునిర్వహించినసాంస్కృతిక కార్య క్రమాలుఅందరినీ అలరించాయిఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులుబలవంతరావు ల క్ష్మణసింగ్ విద్యారమణతదితరులు విద్యా ర్థులు పాల్గొన్నారు

## అకాల వర్షంతో మామిడి రైతు విలవిల



ఓదెల/ పెద్దపల్లి మార్చి 18(అక్షరం న్యూస్)

ఓదెల మండల కేంద్రానికి చెందిన మామిడి రైతు మంగళవారం రాత్రి కురిసిన వడగళ్ల వర్షానికి కన్నీరే మిగిలింది విపరీతమైన గాడ్పు దువారంతో వడగళ్ల వర్షం పడడం ద్వారా మామిడికాయలు పూర్తిగా నిలమట్టమై విపరీతమైనటువంటి నష్టం వాటిలిందని మామిడి రైతుల దిక్కుతోచని పరిస్థితిలో ఆవేదనకు గురయ్యారు అప్పులు చేసి మామిడి తోటలు పట్టి లాభాలు వస్తాయి అనుకున్న రైతుకు కన్నీరే మిగిలింది వీటిపై ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతు తూడి సురేష్ విజ్ఞప్తి చేశారు.

## దావత్-ఏ-ఇఫ్తార్‌లో పాల్గొన్న

# వరంగల్ డీసీసీ అధ్యక్షులు అయూబ్ మహమ్మద్

హన్మకొండ జిల్లా/ హన్మకొండ టౌన్/ మార్చి 17/ అక్షరం న్యూస్ - :

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని హన్మకొండ 50వ డివిజన్ పరిధిలోని




జులైవాడ మసీద్‌లో కమిటీ సభ్యులు మంగళవారం ఏర్పాటు చేసిన దావత్-ఏ-ఇఫ్తార్ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ అయూబ్ మహమ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేసి



రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అయూబ్ మహమ్మద్ మాట్లాడుతూ రంజాన్ మాసం త్యాగం,




సహనం, దాతృత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో శాంతి, సామరస్య




వాతావరణం నెలకొని అన్ని మతాల ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు.



ఈ పవిత్ర మాసం ద్వారా మనుషుల మధ్య సోదరభావం, పరస్పర గౌరవం మరింత బలపడాలని ఆయన అన్నారు. ఈ



కార్యక్రమంలో తెలంగాణ హజ్ కమిటీ చైర్మన్ మరియు కాజిపేట్ దర్గా పీఠాధిపతి అయిన శ్రీ సయ్యద్ షా గులాం అఫ్జల్ బియబాని (కుస్రో పాషా), తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ




చైర్మన్ రియాజ్, హన్మకొండ జిల్లా మైనారిటీ చైర్మన్ మీర్జా అజీజుల్లా భేగ్, స్థానిక కార్పొరేటర్ నెక్కొండ కవిత-కిషన్ కుమార్, ఇతర ప్రజాప్రతినిధులు, మసీద్ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు

## తహసిల్దార్‌గా పదోన్నతి

కరీంనగర్/ చిగురుమామిడి /మార్చి 18(అక్షరం న్యూస్ )



చిగురుమామిడి నాయబ్ తహశీల్దార్ తాడ స్వరూప రాణికి తహసిల్దార్ గా పదోన్నతి లభించింది. తహసిల్దార్ గా పదోన్నతి లభించిన స్వరూప రాణి ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కి బదిలి అయినారు. ఈ సంద్భంగా చిగురుమామిడి తాహాసిల్దార్ ముద్దసాని రమేష్ ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన బాధ్యతల్లో మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలుపుతూ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు తారా దేవి,నాగరాజు,జిపిఓలు రమేష్ రెడ్డి,మహమ్మద్ రఫీ, రాములు,కొమురయ్య,శ్రీనివాస్, బాలయ్య,బాలరాజు,శ్రీనివాస్, ఆంజనేయులు,రాజబాబు,అనిత,భగవాన్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి, అనిత,శ్వేత,తదితరులు పాల్గొన్నారు.


## ధాన్యం కొనుగోలుకు 22,700 కోట్ల అప్పు

- ఎన్‌సీడీసీ నుంచి తీసుకున్న మార్క్‌ఫెడ్



హైదరాబాద్, మార్చి 18 యాసంగి ధాన్యం కొనుగోలు కోసం ప్రభుత్వం భారీ మొత్తంలో అప్పు తీసుకున్నది. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ నేషనల్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఎన్‌సీడీసీ) నుంచి రూ. 22,700 కోట్లు రుణం తీసుకుంటూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. 8.32% వార్షిక వడ్డీ రేటుతో రుణం తీసుకోవడం గమనార్హం. ఈ మేరకు ప్రభుత్వ గ్యారంటీతో మార్క్‌ఫెడ్ రుణం తీసుకొని ఆ నిధులను సివిల్ సప్లయ్‌కి అందించనున్నది. అప్పు ద్వారా తీసుకొచ్చిన నిధులతో సివిల్ సప్లయ్ యాసంగి సీజన్‌లో ధాన్యం కొనుగోలు చేయనున్నది. ఈ సీజన్‌లో సుమారు 95 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని అంచనాలు ఉన్నాయి.

## నేటి నుంచి భద్రాచలంలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు



భద్రాచలం : ఉగాది పర్వదినం సందర్భంగా నేటి నుంచి శ్రీరామనవమి(రాతీఱ ఞఝఝఝఝఎఱ) బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఏటా ఉగాది రోజున ఉత్సవాలకు అంకురార్పణ జరపడం ఆనవాయితీగా కొనసాగుతున్నది. పరాభవ నామ సంవత్సరం సందర్భంగా ప్రత్యేక పూజలతో ఆలయ అర్చకులు, వేద పండితులు వేడుకలకు శ్రీకారం చుట్టనున్నారు. ఈ నెల 27న మిథిలా మండపంలో సీతారామ కళ్యాణోత్సవం జరపనున్నారు. ఏప్రిల్ 2 వరకు బ్రహ్మోత్సవాలు కొనసాగనున్నాయి. కాగా, బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు. నవమి రోజున రెండు లక్షల తలంబ్రాల ప్యాకెట్లు, లక్ష లడ్డూలు సిద్ధం చేసినట్లు వివరించారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers,
RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609